అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
సోమవారం 11 మే 2026 పేజీలు : 04

# పోలీస్ శాఖకు 7 అపాచీ బైక్‌లు

## బాలయ్యకు థాంక్స్ చెప్పిన ఎస్.పి.


పూజ నిర్వహిస్తున్న దృశ్యం


పచ్చ జెండా ఊపుతున్న ఎస్.పి

**హిందూపురం మే 10 ప్రభాతవార్త**

స్థానికఎమ్మెల్యే నందమూరిబాలకృష్ణ చొరవతో పట్టణంలోని మోతుకు పల్లివద్ద లేఅవుట్ వెంచర్ నిర్వహిస్తున్న ఎస్.బి. ప్రాపర్టీస్ రాయల్ కౌంటీ కె.జనార్దన్ రెడ్డి ఆర్థిక సౌజన్యంతో హిందూపురం పోలీస్ విభాగానికి 7 అపాచీ పోలీస్‌రక్షక్ ద్విచక్ర వాహనాలు ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా స్థానిక వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఆదివారం సాయంత్రం డీఎస్పీ కేవీ మహేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికిముఖ్యఅతిథిగాజిల్లాఎస్పీ సతీష్‌కుమార్, ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి డాక్టర్ సురేంద్రబాబు, వీరయ్య, బాలాజీ హాజరయ్యారు.తొలత వాహనాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదుపరి ఎస్పీ పచ్చజెండాఊపి వాహనాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మీడియాతో ఎస్పీమాట్లాడుతూ ఎమ్మెల్యే బాలకృష్ణ ప్రత్యేకకృషితో 7 అపాచీ బైక్లు వచ్చాయని చెప్పారు. నెలరోజుల క్రితం మూడు బులోరా వాహనాలు కూడా ఎమ్మెల్యే సౌజన్యంతో పోలీస్ శాఖకు ఇవ్వడం జరిగిందని కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి ఆదేశాలతో అత్యవసర పోలీస్ సేవలకు 112 నెంబర్ కు ప్రజలు ఫోన్ చేస్తే వెంటనే ఆ ప్రాంతానికి వెంటనే వెళ్లేందుకు ఈ వాహనాలు ఎంతో సౌకర్యంగా ఉన్నాయని అన్నారు. డీఎస్పీ మహేష్ ప్రత్యేకచొరవ తీసు కున్నారని అభినందించారు. కార్యక్రమంలో సిఐలు ఆంజనేయులు, కరీం, ఎల్ఐసి నరేంద్ర, టిడిపి పట్టణ అధ్యక్షులు వెంకటేష్, దుర్గా నాని, సితార పవన్ కుమార్, తలుపుల భార్గవ్, అబూ బకర్, తదితరులు పాల్గొన్నారు.


































# రాష్ట్రంలో ఎస్సీలకు వర్తించే పథకాలన్నీ బుడగ జంగాల వారికి అమలు

- బుడగ జంగాల సమస్యల పరిష్కారం చంద్రబాబు తోనే సాధ్యం...
- వైసీపీ ఐదేళ్ల పాలనలో బుడగ జంగాలను పట్టించుకున్నవారు శూన్యం
- టీటీడీ బోర్డు సభ్యుడు, మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు వెల్లడి

**అనంతపురం, మే 10, (ప్రభాతవార్త బ్యూరో)**

రాష్ట్రవ్యాప్తంగా బేడ, బుడగజంగాల సామాజికవర్గం ఏళ్లతరబడి ఎదుర్కొంటున్న సమస్యను పరిష్కరించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కు కృతజ్ఞతలు , అభినందనలు తెలియజేస్తున్నానని మడకశిర శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యులు, శ్రీసత్యసాయిజిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు ఎం.ఎస్.రాజు వెల్లడించారు. ఉద్యోగాల్లో తప్ప ఎస్సీలకు వర్తించే అన్ని పథకాలు బేడ, బుడగ జంగాల వారికి వర్తింపజేయాలని ఇటీవల కలెక్టర్ల సమావేశంలో సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాలు జారీ చేశారని , బుడగ జంగాల వారికి శుభ పరిణామం అన్నారు. అనంతపురం పట్టణంలో బేడ, బుడగజంగం హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటు చేసిన కృతజ్ఞత సభకు ఎం.ఎస్.రాజు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. బేడ, బుడగజంగాల సమస్యల పరిష్కారం కోసం చేసిన కృషికి ఎం.ఎస్.రాజు ను ఆ సామాజికవర్గ పెద్దలు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మీడియా ను ఉద్దేశించి ఎం.ఎస్. రాజు గారు మాట్లాడుతూ....బేడ, బుడగజంగాల దీర్ఘకాల సమస్యల్ని పరిష్కరించిన ఏకైక నాయకుడు నారా చంద్రబాబునాయుడు అన్నారు. వైఎస్ రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పటి నుండి ఉన్న ఈ సమస్య ఎవరూ పట్టించుకోలేదు. 201419 మధ్య కాలంలో ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబునాయుడు దృష్టికి బేడ, బుడగజంగాల సమస్యలను తీసుకెళ్లిన వెంటనే జేసీ శర్మ ఏకసభ్య కమిషన్‌ను చంద్రబాబు నియమించారు. ఆ జేసీ శర్మ కమిషన్ రాష్ట్రంలోని 13జిల్లాల్లో


విలేకరులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు

మిగతా 4 లో...

# చెప్పేది నీతులు..తీసేది గోతులు..!

- అక్రమాలన్నీ తెలిసే..! అధికారులు,నాయకులు కలిసే..! - చెరువును మింగేసి..వంకలపై కన్నేసిన మట్టిదొంగలు..!
- రెవెన్యూ,దేవాదాయ,జలవనరుల శాఖల లాలూచీ..! - మాన్యాలు,చెరువులు,వాగులు,వంకలు,గుట్టలు కనుమరుగు..!



లక్షుంపల్లిలోని చెన్నకేశవ మాన్యానికి మట్టి కొట్టి..! , హెచ్చరికలు 'మాయ'ం..భైరవకొండకు గాయం..!


అక్రమంగా తవ్వి..అన్నదాతలకు అమ్మి..!

**యాడికి(తాడిపత్రి), మే 10, ప్రభాతవార్త**

మాన్యాలు,చెరువులు,వాగులు,వంకలు వంటి ప్రభుత్వ స్థలాలు, ప్రాంతాలు ఏవైనా మట్టి తవ్వేస్తాం..గుట్టుచప్పుడు కాకుండా తరలించేస్తాం..నిబంధనలు పట్టించుకోం. మేమింతే..మా తీరింతే అన్నట్లు అక్రమార్కులు చెలరేగి పోతున్నారు.ఆయాశాఖల అధికార యంత్రాంగం లాలూచీపడి చూసీచూడనట్లు వ్యవహరిస్తుండటంతో వీరి ఆగడాలకు హద్దేలేకుండా పోతోంది. యాడికి మండలంలోని రాయలచెరువు చెరువు, కతవ వంక, పిన్నేపల్లి చెరువు, యాడికి భైరవకొండ, మరవవంక, లక్షుంపల్లిలోని చెన్నకేశవస్వామి మాన్యం, తిరుణాంపల్లి వంక, చింతలాయపల్లి కొత్తరాయుని గుడి సమీపంలోని భైరవగుట్ట,పెద్దపేట వంక, గుడిపాడులోని సిమెంట్ కర్మాగారాలు కొనుగోలు చేసిన భూములు తదితర ప్రాంతాల్లోని అక్రమ తవ్వకాలే అధికారుల లాలూచీకి, అక్రమార్కులు ఆగడాలకు నిదర్శనమని చెప్పవచ్చు. చెరువులు, వంకలు, వాగుల్లో 2 మీటర్లకు మించి తవ్వకూడదనే నిబంధన ఇక్కడ మట్టికొట్టుకుపోతోంది.ఇక మాన్యాలు, గుట్టలు, కొండల్లో అసలు అనుమతి లేని తవ్వకాలే జరపకూడదనే చట్టం ఇక్కడ అపహాస్యం అవుతున్నా అధికారులు చోద్యం చూడటంలో ఆంతర్యమేమిటో ప్రజలకు తెలియనిది కాదనే వాదన వినిపిస్తోంది.

**ః చెప్పేది నీతులు..తీసేది గోతులు..!**

వేదికలెక్కితే చాలు వేదాలు వల్లించే కొందరు నాయకులు తాము చెప్పేది నీతులని..తాము తీస్తోంది గోతులని ప్రజలు గ్రహించలేరనే భ్రమలో బతికేస్తున్నారు. గతంలో యాడికి-చందన రోడ్డులోని గోతుల్లో మరుం తరలించినందుకు తమ ప్రత్యర్థి పార్టీ నాయకునిపై నానా యాగీ చేయడం, తిరుణాంపల్లి వంకలో మట్టి తరలిస్తుంటే తాము నీతి తప్పని నాయకుల వలే పోలీసులను అడ్డుపెట్టుకొని దాడి చేయించి, కేసు నమోదు చేయించి, భారీ జరిమానా విధింపచేసిన ఆ నాయకులే తమ మట్టి దోపిడీని ప్రస్తుతం పరాకాష్టకు చేర్చారు.

ః2024 డిసెంబరులో తిరుణాంపల్లి వంకలో ఒక జేసీబీ, 4 ట్రాక్టర్లతో మట్టి తరలిస్తున్న వారిపై పోలీసులు దాడిచేసి, రెవెన్యూ అధికారులకు సిఫార్సు చేయగా వాల్టా చట్టం ప్రకారం కోర్టు ద్వారా దాదాపు రూ. 1 లక్ష జరిమానా విధింపజేశారు. ప్రస్తుతం అదే తిరుణాంపల్లి వంకలో హిటాచి వంటి భారీ యంత్రాలు పెట్టి పెద్ద పెద్ద టిప్పర్లతో మట్టి కొల్లగొట్టి..మూటలు కూడగడుతుంటే అదే అధికార యంత్రాంగం మూగబోయినట్లు చోద్యం చూస్తుండటం పట్ల తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

ః2025 జనవరి 4న యాడికి మరవవంక నుంచి ఒక వ్యక్తి నిర్మిస్తున్న చిన్న తరహా పరిశ్రమకు రెండు జేసీబీల సాయంతో నాలుగు ట్రాక్టర్ల ద్వారా మరుం తోలుకుంటుంటే స్థానిక నాయకులే పోలీసులను ఉసిగొలిపి దాడిచేయించి వాహనాలన్నింటినీ జప్తుచేయించారు. ఈ వాహనాలన్నింటికీ ఆ రోజు రూ. 54 వేలు జరిమానా విధింపజేశారు. ఈ నాయకులే ప్రస్తుతం మేము తరలించే మట్టినే కొనుగోలు చేయాలి, మేము చెప్పిన ధరే చెల్లించాలి అనేలా మట్టి తరలింపుకు పాల్పడుతుంటే..ఇలాంటి వ్యక్తులతోనే రెవెన్యూ అధికారులు రాసుకొని, పూసుకొని తిరుగుతుంటే సమాజానికి ఏమి సందేశమిస్తున్నట్లు అని జనం అధికారుల తీరును అసహ్యించుకుంటున్నారు.

ఃలక్షుంపల్లి గ్రామ సమీపంలోని సర్వే నంబరు 106లోని చందన చెన్నకేశవస్వామి మాన్యంలో నెలల తరబడి అక్రమంగా మట్టి తరలిస్తున్నారు. ఈ విషయంపై దేవాదాయ శాఖ అధికారికి ఫిర్యాదులు వెల్లువెత్తినా పైరవీలకు జడిసి, అక్రమార్కులతో లాలూచీ పడి ఇటువైపు కన్నెత్తి చూడటం లేదనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. తన పై అధికారులే పట్టించుకోవడం లేదు నేనేం చేయగలను అంటూ క్షేత్రస్థాయి అధికారి చేతులెత్తేయడంతో ఈ మాన్యంలోని వందల టిప్పర్ల మట్టి మాయమవుతోంది. ఈ భూమంతా గోతుల మయమై సాగుకు పనికిరాకుండా పోవడమేగాక ప్రతి ఒక్కరూ మట్టిని ఇష్టారీతిన తోడుకోవడానికి మార్గం సుగమమైనట్లవుతోంది.

ఃరాయలచెరువు చెరువును అప్పటి ప్రభుత్వంలోనూ, ఇప్పటి ప్రభుత్వంలోనూ చెరకును పిప్పి చేసినట్లు మిగతా 4 లో...


దేవాదాయ శాఖకు ముడుపులు..కక్కుర్తి నాయకులకు కాసులు

# గ్యాస్ కష్టాలు తీరేది ఎప్పుడు..?!

- -45 రోజులు దాటాకే బుకింగ్, డెలివరీకు మరో పక్షం రోజులు
- -తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న గృహ వినియోగదారులు
- -ఎంత పొదుపుగా వాడినా సిలెండర్ 2 నెలలు ఎలా వస్తుందని ఆవేదన
- -అప్పుడప్పుడు మాత్రమే సరఫరా అవుతున్న కమర్షియల్ గ్యాస్ సిలెండర్లు
- -సిలెండర్లు రాక మూతబడుతున్న అనేక రెస్టారెంట్లు, భోజన శాలలు
- -బ్లాక్‌లో 2వేల రూపాయలకు లభిస్తున్న వంట గ్యాస్ సిలెండర్లు



డొమెస్టిక్, కమర్షియల్ గ్యాస్ సిలెండర్లు

**ఉరవకొండ, మే 10 ప్రభాతవార్త**

వంట గ్యాస్ కష్టాలు ఎప్పుడు తీరుతాయని వినియోగదారులు ప్రశ్నిస్తున్నారు. ఇరాన్-అమెరికా మధ్య యుద్ధం పేరుతో మొదలైన కష్టాలు యుద్ధానికి తాత్కాలికంగా విరామం కొనసాగుతున్నా అవసరమైనంతమేర గ్యాస్ సిలెండర్లు సరఫరా కాకపోవడంతో వినియోగదారులు ఇబ్బందులు వర్ణనాతీతంగా మారుతున్నాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మాత్రం గ్యాస్ కొరత లేదని అవసరమైనంతమేర సరఫరా జరుగుతోందని చెబుతున్నప్పటికీ క్షేత్రస్థాయిలో పరిస్థితి అందుకు పూర్తీ భిన్నంగా ఉంటోంది. వివరాల్లోకి వెళితే... ఒక సారి వంట గ్యాస్ సిలెండర్ తీసుకుంటే 45 రోజుల దాటిన తరువాతే బుకింగ్ జరుగుతుండగా ఆపై సిలెండర్ ఇంటికి చేరడానికి మరో పక్షం రోజులు సమయం పడుతోంది. ఈ లెక్కన ఒక గ్యాస్ సిలెండర్ 2 నెలలపాటు పొదుపుగా వాడుకోవడం అనివార్యమవుతోంది. ప్రస్తుతం వంట గ్యాస్ సిలెండర్ ధర 982 రూపాయలు ఉండగా బ్లాక్‌లో మాత్రం 1,500 నుంచి 2,000 రూపాయలు పెడితే ఎప్పుడైనా సిలెండర్ లభిస్తుండటం విశేషంగా చెప్పాలి. గ్యాస్ సరఫరాలో కొరత ఉంటే బ్లాక్‌లో సిలెండర్లు ఎక్కడి నుంచి వస్తున్నాయన్న ప్రశ్న తలెత్తుతోంది. ఒక సిలెండర్ నుంచి మరొక సిలెండర్ బుక్ చేసుకొని తీసుకోవడానికి మొత్తం 2 నెలల సమయం పడుతుండటం, బ్లాక్‌లో 1,000 రూపాయలు అదనంగా పెట్టి సిలెండర్ కొనగోలు చేయలేక సామాన్య, మధ్యతరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోంది. గ్యాస్ సిలెండర్లు కొనగోలు చేసుకోలేక కట్టెల పొయ్యిపై వంట చేసుకుందామనుకుంటే కట్టెల ధరలు సైతం గణనీయంగా పెరిగిపోయాయని వారు వాపోతున్నారు. ఇక కమర్షియల్ గ్యాస్ సిలెండర్ల విషయానికొస్తే యుద్ధం మొదలైన నాటి నుండి బుకింగులే నిలిచిపోగా అప్పుడప్పుడు అడప దడపాగా మాత్రమే పదో పరకో సిలెండర్లు మాత్రమే ఏజెన్సీ లకు చేరుతున్నట్లు తెలుస్తోంది. దీంతో కమర్షియల్ గ్యాస్ సిలెండర్లు అందక అనేక రెస్టారెంట్లు, భోజనశాలలు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లు అనేకం తాత్కాలికంగా మూతబడిపోగా రోడ్లపైన నిర్వహించే టిఫెన్ బండ్లు, ఇతరత్రా వ్యాపారాలు శాశ్వితంగా మూతబడ్డాయి. దీంతో వ్యాపారులు నష్టపోతుండగా రోజువారి పనిచేసుకొని బ్రతికే కార్మికులు ఉపాధి కోల్పోయి వారి కుటుంబాలు అవస్థలు పడుతున్నాయి. ప్రభుత్వాలు గ్యాస్ సమస్య పరిష్కరించడానికి ఇప్పటికైనా చొరవ చూపుతాయో లేదో వేచి చూడాల్సి ఉంది.

02ATP27_02ATP27.qxd 10-05-2026 PM 10:24 Page 1



## నేడు శ్రీ సత్యసాయి జిల్లాలో పర్యటించనున్న డేడికేటెడ్ కమిషన్

శ్రీ సత్యసాయి జిల్లా, మే 10, ప్రభాతవార్త ప్రతినిధి

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన డెడికేటెడ్ కమిషన్ రాజీవ్ రంజన్ మిశ్రా ఆధ్వర్యంలో, సోమవారం శ్రీ సత్యసాయి జిల్లాలో పర్యటించనున్న దనీ అధికార వర్గాలు తెలియజేశాయి. స్థానిక సంస్థలలో వెనుకబడిన తరగతుల రిజర్వేషన్ల అంశంపై ప్రజల అభిప్రాయాలు, వినతులు మరియు సూచనలు స్వీకరించుటకు కమిషన్ సమావేశాలు నిర్వహించనున్నట్లు అధికారులు తెలియజేశారు. సందర్భంగా వారు సోమవారం మధ్యాహ్నం 3.00 గంటల నుండి సాయంత్రం 6.00 గంటల వరకు పుట్టపర్తి కలెక్టరేట్ లోని పీజీఆర్ఎస్ హాల్‌లో ప్రజల నుండి వినతిపత్రాలు స్వీకరించనున్నట్లు తెలియజేశారు. వెనుకబడిన తరగతుల సంఘాలు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు మరియు ఆసక్తి గల ప్రజలు సమావేశానికి హాజరై తమ వినతులు సమర్పించవలసిందిగా కోరారు. అదేవిధంగా, వినతిపత్రాలను apbcdedicatedcommission2026 gmail.com , apbcwelfaresrisatyasai gmail.comలకు ఈమెయిల్ ద్వారా కూడా పంపవచ్చున్నారు. మరిన్ని వివరాలకు 9010400500 నంబర్‌కు సంప్రదించాలని కోరారు.

## సంతే కొండాపురంలో ఘనంగా మాతృ దినోత్సవ వేడుకలు



కేక్ కట్ చేస్తున్న దృశ్యం

బ్రహ్మసముద్రమే 10 ప్రభాతవార్త

బ్రహ్మసముద్రం మండలం సంతే కొండాపురం గ్రామం నందు మాతృ దినోత్సవ సందర్భంగా మాతృమూర్తులతో కలిసి సంతే కొండాపురం గ్రామ ప్రజలు మాతృమూర్తులతో కేక్ కట్ చేయించి వైభవంగా మాతృ దినోత్సవ వేడుకలు నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో భాగంగా నవ మాసాలు మోసిన తల్లి అనే పాటను మాతృ దినోత్సవ సందర్భంగా రైటర్ సింగర్ పాడి పల్లె పల్లె సవారి అని యూట్యూబ్ ఛానల్ ద్వారా పాట ను విడుదల చేయడమైనది ఈ కార్యక్రమానికి ముఖ్య అతితులు గా సింగిల్ విండో అధ్యక్షులు ఓబులేష్ తాజా మజి సర్పంచ్ వనిత మల్లి ఐ సి ఎఫ్ సమస్త అధినేత విజయ్ కిషోర్ ఆర్ డి టి ఉపాధ్యాయులు మల్లి జయరాజు వన్నూరుస్వామి ఈరన్న గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## 20 అడుగుల రోడ్డు ఏమైనట్టు?

**- కబ్జాకు గురైన రోడ్డు - కారు పోవాలంటేనే గగనం**

**- రోడ్డుపైనే వాహనాలు పార్కింగ్ రాళ్లు - అధికారులకు కనపడవా**

కనేకల్లు మే 10 ప్రభాతవార్త

కనేకల్ మండల కేంద్రం ఉరవకొండ వినాయక నగర్ రిలయన్స్ టవర్ రోడ్డు 20 అడుగులు రోడ్డు కనపడడం లేదు సిమెంట్ రోడ్డుకి ఇరు వైపులా ఆక్రమణకు గురైంది చుట్టుపక్కల 20అడుగుల రోడ్డుపైన నిర్మాణాలు చేపట్టిన పట్టించుకుని అధికారులు ఉన్న కాస్తి రోడ్డుపైన బండ్లు పార్కింగు రాళ్లు రప్పలు వేయడంతో ద్విచక్ర వాహనం పోవాలంటే గగనమైంది. ఈ 20 అడుగుల రోడ్డులో 15 అడుగుల సిమెంట్ రోడ్డు వేశారు. మిగిలిన సిమెంటు రోడ్డు ఆటవైపు ఇటువైపు ఆక్రమణకు గురైంది. అంతేకాకుండా ఈ 15 అడుగుల సిమెంట్ రోడ్డుపైనే ద్విచక్ర వాహనాలు రాళ్లు వేయడం వలన ఈ 15 సిమెంటురోడ్డులో అండర్‌గ్రౌండ్ ఉండటంవలన చాంబర్ గొంతులు పెద్దవిగా ఉండడంతో ద్విచక్ర వాహనం దారులు గుంతలులోకి పడి చాలామంది ఆసుపత్రి పాలయ్యారు. రెండు సెంట్లు లోనే నాలుగు ఇల్లు నిర్మాణం చేపట్టి మెట్లు మొత్తం రోడ్డుపైనే వేయడం వలన రోడ్డు ఇరుకగా మారింది. పార్కింగ్ ప్లేస్ లేకుండా సిమెంట్ రోడ్డుపైనే మెట్లు వేసుకొని మరీ రోడ్డుపైకే వాహనాలు నిలబెట్టడం వలన ఒక కారు పోవాలంటే చాలా ఇబ్బందిగా తలెత్తింది అధికారులు స్పందించి ఈ కాలనీకి దారి 20 అడుగులు ఉండేటట్లు చేయాలని పంచాయతీ అధికారాలను కోరుతున్నారు.

## కుక్కల దాడిలో 52 గొర్రెపిల్లలు మృతి

బెళుగుప్ప, మే 10 ప్రభాతవార్త



మృతి చెందిన గొర్రె పిల్లలను చూపుతున్న గొర్రెల కాపరి

మండల పరిధిలోని జీడిపల్లి గ్రామంలో ఆదివారం సాయంత్రం పొలంలో వున్న గొర్రెపిల్లలు. గ్రామంలో వున్న కుక్కల దాడి చేసి52గొర్రెపిల్లలు. మృతి చెందాయి గొర్రెలు కాపరి బోయ ఎర్రి స్వామి పెలిపారు . ఆర్థిక నష్టం 2లక్షలు జరిగినది అండగా ప్రభుత్వం ఆదుకోవాలని . ప్రభుత్వం అధికారులు తెలియచేశాడు.

## పదిలో మెరిసిన పెద్దిరెడ్డిపల్లి విద్యార్థినిలు

**ఆంధ్ర దేవాంగ సంఘం ఆధ్వర్యంలో ప్రతిభా పురస్కారాలు**



ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను సత్కరిస్తున్న దృశ్యం

పరిగి మే 10(ప్రభాత వార్త):

సత్యసాయి జిల్లా పరిగి మండలం పెద్దిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన విద్యార్థినులు పదవ తరగతి ఫలితాల్లో అత్యుత్తమ మార్కులు సాధించి సత్తా చాటారు. వీరిని ఆంధ్ర దేవాంగ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా సన్మానించారు. గ్రామానికి చెందిన శిరీష 600కు 593 మార్కులు సాధించి జిల్లా ఫస్ట్ ర్యాంక్ కైవసం చేసుకుంది. ఆమెతో పాటు లీలామానస 588, సంజన 587, త్రిష 585, జోష్ణ 585, మోనిక 511 మార్కులు సాధించి పెద్దిరెడ్డిపల్లి పేరు జిల్లా స్థాయిలో మారుమోగించారు. గ్రామానికి గర్వకారణం: మాజీ ఎంపీటీసీ మన ఊరి ఆడపిల్లలు ఇంతటి ప్రతిభ కనబరచడం గర్వంగా ఉందని టీడీపీ నాయకులు, మాజీ ఎంపీటీసీ వెంకటరమణస్వామి (సోమప్ప) అన్నారు. గ్రామానికి మంచి పేరు తెచ్చిన విద్యార్థినులను సత్కరించడం ఆనందంగా ఉన్నారు. వీరిని ఆదర్శంగా తీసుకొని మిగతా విద్యార్థులు కూడా కష్టపడి చదవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ వెంకటరమణస్వామి, ప్రభాకర్, లక్ష్మీనారాయణ, రాజశేఖర్, రుద్రయ్య, ఆదినారాయణప్ప, గంగాధరప్ప, రామకృష్ణప్ప, సదాశివప్ప, కృష్ణమూర్తి, మల్లికార్జున, రమేష్, ఎస్పీ గంగాధరప్ప, రఘు, గ్రామ ప్రజలు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అళ్ళద రంగనాథస్వామి వేడుకలు పాల్గొన్న మాజీ మంత్రి రఘువీరారెడ్డి



పత్యేక పూజల్లో పాల్గొన్న రఘువీరా దృశ్యం

అమరాపురం మే 10 ప్రభాత వార్త

మండల సరిహద్దున ఉన్న దొడ్డబాణగెరె గ్రామ సమీపంలో ఉన్న మహిమాన్వితుడు పురాతన చరిత్ర కలిగిన అళ్ళద రంగనాథస్వామి దేవాలయంలో జరిగిన వార్షిక వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ సిడబ్ల్యుసి సభ్యుడు మాజీ మంత్రి రఘువీరారెడ్డి ఆదివారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ అద్యక్షులు గోపినాథ్ మరియు దేవాలయ అర్చకులు హరీష్ బట్టర్ మాజీ మంత్రి రఘువీరారెడ్డిని ఆలయ మర్యాదలతో మేళతాడాలతో పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం హోమం, స్వామి వారికి శ్రీదేవి భూదేవి సమేత మరియు విశేష పూజ కార్యక్రమంలో మాజీమంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలోదేవతా కార్యక్రమాలను నిర్వహించడం దేవాలయ అభివృద్ధి చేయడం హర్షించదగ్గ విషయం అన్నారు . దైవభక్తిని ప్రతి ఒక్కరు అలవర్చుకొని సమాజంలో మంచి పౌరులుగా నవ సమాజ నిర్మాణానికి కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం దేవాలయ కమిటీ వారిచే మాజీ మంత్రి కి ఘనంగా సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్లు గురుమూర్తి, మందలపల్లి నాగరాజు, కెంకెర శ్రీనివాస్ రెడ్డి, నిద్ర గట్ట శ్రీనివాస్, గొల్లమారనపల్లి శివన్న, కెంకెర వద్దే.హనుమంతరాయ, బసవరాజు, హేమావతి తిప్పేస్వామి,ఏటి శివకుమార్, నాచేపల్లి రాజశేఖర్, మాజీ డీలర్ ఓంకారేశ్వర, తదితరులు పాల్గొన్నారు.

## వైకాపా నాయకుడి గృహప్రవేశానికి హాజరైన వేణురెడ్డి



నూతన గృహప్రవేశానికి హాజరైన వైకాపా నాయకుడు వేణురెడ్డి

లేపాక్షి, మే 10 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని డిఎస్ఆర్ లేఅవుట్‌లో వైకాపా నాయకుడు అంజాద్ నూతన గృహప్రవేశ కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ వేడుకకు హిందూపురం వైకాపా నాయకుడు వేణురెడ్డి విచ్చేసి అంజాద్ కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ నిస్సార్‌అహ్మద్, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు ఆంజనరెడ్డి, చలపతి, మల్లన్న, భాస్కర్‌రెడ్డి, శేషాద్రిరెడ్డి, మండల స్థాయి ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## లేపాక్షిలో పిచ్చికుక్క స్వైరవిహారం

**-12 మందిపై పిచ్చికుక్క దాడి**

**-బాధితులను పరామర్శించిన ఎంపిడిఒ, కార్యదర్శి**

లేపాక్షి, మే 10 ప్రభాతవార్త



బాధితులను పరామర్శిస్తున్న దృశ్యం



మండల కేంద్రమైన లేపాక్షిలో ఓ పిచ్చికుక్క ఆదివారం స్వైరవిహారం చేసి 12 మందిని గాయపరిచింది. వివరాలు ఇలా వున్నాయి. అర్ధరాత్రి సమయంలో నిద్రిస్తున్న పలువురిపై పిచ్చికుక్క దాడి చేసింది. పిచ్చికుక్క దాడి చేసిన వారు గట్టిగా అరవగా చుట్టుపక్కల వారు నిద్రలేచి కుక్కను వెంబడించారు. ఆ సమయంలో 12 మందిని పిచ్చికుక్క గాయపరిచింది. ఆ సమయంలో 9 మంది లేపాక్షి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లి కుక్క కాటు మందులు వేయించుకున్నారు. మరో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉండడంతో చికిత్స నిమిత్తం హిందూపురం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పిచ్చికుక్కను ఆ ప్రాంతవాసులు వెంబడించి తరిమి చంపివేశారు. విషయం తెలిసిన వెంటనే ఎంపిడిఒ శ్రీనివాస్, లేపాక్షి పంచాయతీ కార్యదర్శి నాగరాజులు బాధితుల ఇళ్ల వద్దకు వెళ్లి పరామర్శించారు. ప్రభుత్వ వైద్యశాలలో అవసరమైన వైద్యాన్ని అందించేందుకు అవసరమైన చర్యలు చేపడుతామని వారికి హామీ ఇచ్చారు.

## చెరువుల ఒండ్రుమట్టిని రైతుల పొలాలకు ఉచితంగా తరలించాలి

**భూముల సారాన్ని పెంచేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని రైతుల విజ్ఞప్తి**

గుడిబండ మే 10 ప్రభాతవార్త



నిస్సారవంతంగా మారిన భూములు

మడకశిర నియోజకవర్గంలో నిస్సారంగా మారుతున్న రైతుల భూములను పునరుద్ధరించేందుకు చెరువులలోని ఒండ్రుమట్టిని రైతుల పొలాలకు ప్రభుత్వం ఉచితంగా తరలించాలని రైతులు కోరుతున్నారు. చెరువులలో పేరుకుపోయిన ఒండ్రుమట్టిని పొలాలకు వేసుకుంటే భూమి సారవంతంగా మారి పంట దిగుబడులు పెరుగుతాయని రైతులు తెలిపారు. ప్రస్తుతం అనేక చెరువులలో పెద్దఎత్తున ఒండ్రుమట్టి పేరుకుపోయి ఉండగా, అదే సమయంలో రైతుల పొలాలు సారం కోల్పోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ఈ ఒండ్రుమట్టిని ట్రాక్టర్ల ద్వారా రైతుల పొలాలకు ఉచితంగా తరలించే విధంగా చర్యలు తీసుకుంటే రైతులకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని చెప్పారు. చెరువులలోని మట్టిని తీసివేయడం వల్ల చెరువులలో నీటి నిల్వ సామర్థం కూడా పెరుగుతుందని, మరోవైపు రైతుల భూములకు సారవంతత పెరిగి పంటల దిగుబడులు మెరుగుపడతాయని రైతులు పేర్కొన్నారు. దీనివల్ల రెండు విధాలుగా లాభం చేకూరుతుందని తెలిపారు.కావున ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమం చేపట్టి చెరువులలోని ఒండ్రుమట్టిని ఉచితంగా రైతుల పొలాలకు తరలించేలా చర్యలు తీసుకోవాలని మడకశిర నియోజకవర్గ రైతులు కోరుతున్నారు.

## రాష్ట్ర మంత్రిని కలిసిన జనసేన చక్రవర్తి



మంత్రితో చక్రి

హిందూపురం మే 10 ప్రభాతవార్త

జనసేన పార్టీ నేత, రాష్ట్ర సినిమా ఆటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ ను హిందూపురం జనసేన పార్టీ అధ్యక్షుడు చక్రవర్తి (చక్రి) మర్యాదపూర్వకంగా కలిశారు. రాజ మహేంద్రవరం లోని ఆయన నివాసంలో ఆదివారం మంత్రితో కలిసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## హజ్ యాత్రకు 119 మంది విషెస్ తెలిపిన వైసీపీ నేత షేక్ బాషా

హిందూపురం టౌన్ మే 10 ప్రభాతవార్త



హజ్ యాత్రికులతో షేక్ బాషా

హిందూపురం పరిసర ప్రాంతాల నుంచి మక్కా యాత్రకు వెళ్తున్న 119 మంది హజ్ యాత్రికుల కోసం ఆదివారం ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో ప్రత్యేక దువా నిర్వహించారు. కార్యక్రమానికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మైనారిటీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ బాషా హాజరయ్యారు. ఈ సందర్భంగా హజ్ కు వెళుతున్న యాత్రికులకు శుభం జరగాలని, యాత్ర విజయవంతం కావాలని ఆయన ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.

## కడప బీజేపీ జిల్లా అధ్యక్షుడిపై దాడి ఘటనపై డీజీపీ చర్యలు తీసుకోవాలి

**బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు ముప్పూరి దేవరాజ్**

కళ్యాణదుర్గం, మే 10, ప్రభాతవార్త:



మీడియాతో మాట్లాడుతున్న బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు ముప్పూరి దేవరాజ్

కడప జిల్లాలో బీజేపీ జిల్లా అధ్యక్షుడిపై అనుచితంగా ప్రవర్తించిన డీఎస్పీపై రాష్ట్ర డీజీపీ తక్షణ చర్యలు తీసుకోవాలని అనంతపురం జిల్లా బీజేపీ ఉపాధ్యక్షుడు ముప్పూరి దేవరాజ్ డిమాండ్ చేశారు. ఆదివారం కళ్యాణదుర్గంలో మీడియాతో మాట్లాడిన ఆయన, రాష్ట్రంలో డబుల్ ఇంజిన్ ప్రభుత్వ ఏర్పాటుకు అనంతరం అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలు వేగంగా అమలవుతూ ప్రజల్లో ప్రభుత్వం పై విశ్వాసం మరింత బలపడుతోందన్నారు. శ్రీ హనుమాన్ జయంతి సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న బైక్ ర్యాలీలు, శోభాయాత్రలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయని తెలిపారు. అ యితే కడప నగరంలోని అల్మాస్పేట సెంటర్‌లో హనుమాన్ జయంతి వేడుకల కోసం ఏర్పాటుచేసిన తోరణాలు, జెండాలను తొలగించేప్రయత్నం చేయడంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయని పేర్కొన్నారు. ఈ క్రమంలో దాడులకు దిగిన అరాచక శక్తులను అడ్డుకునేందుకు ప్రయత్నించిన బీజేపీ మరియు ఎస్సీ మోర్చా నాయకులపై జరిగిన భౌతిక దాడులను ఆయన తీవ్రంగా ఖండించారు. పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చే సమయంలో పోలీసులు లాఠీచార్జ్ నిర్వహించగా, స్థానికప్రజలపై బలప్రయోగం చేయవద్దని సూచిస్తూ పరిస్థితిని సర్దిచెప్పేందుకు ప్రయత్నించిన కడపజిల్లా బీజేపీ అధ్యక్షుడిపై కూడా పోలీసుఅధికారి చేయిచేసుకోవడం బాధాకరమనిఅన్నారు. జిల్లా స్థాయి పార్టీ అధ్యక్షుడిపై జరిగిన ఈ ఘటన ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని పేర్కొంటూ, సంబంధిత పోలీసు అధికారిపై శాఖాపరమైన క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని డీజీపీని కోరారు. అలాగే ప్రశాంతంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్న వారిపై కాకుండా, ఉద్రిక్తతలకు కారణమైన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసు శాఖను ఆయన విజ్ఞప్తి చేశారు.

## 12 నుండి ఆంజనేయ స్వామి జయంతి ఉత్సవాలు

అమరాపురం మే 10 ప్రభాతవార్త



మండల పరిధిలోని శ్రీ క్షేత్రం తమ్మడేపల్లి ఆంజనేయ స్వామి దేవాలయము నందు ఈనెల 12 నుండి 13వ తేదీ వరకు ఆంజనేయ స్వామి జయంతి ఉత్సవాలను ఎలెరాంపురం పీఠాధిపతులు ట్రస్ట్ గౌరవాధ్యక్షులు డాక్టర్ హనుమంతనాథ స్వామీజీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసినట్లు ట్రస్ట్ అధ్యక్షులు డి చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి పాత్రికేయులు ఎన్ వి హనుమంతరాయ, కజంచి దొడ్డయ్య, ఉపాధ్యక్షులు దొడ్డజ, దొడ్డన్న, మరియు ధర్మ దర్శకులు హెచ్ రామకృష్ణారెడ్డి, నాగిరెడ్డి, సమ్మొగోడలదొడ్డయ్య, గొంచి కార్ జీఎల్ ప్రకాష్ తదితరులు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆరతి ఉత్సవాలు, వెండి రథోత్సవం, డిపోత్సవం మరియు పూలరతోత్సవ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహిస్తున్న వారు పేర్కొన్నారు. భక్తాదులు అత్యధిక సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. విచ్చేసే భక్తులకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు వర్క్ తెలిపారు. అదేవిధంగా సాంస్కృతికకార్యక్రమంలో భాగంగా కురుక్షేత్ర అనే పౌరాణిక నాటక ప్రదర్శన కళాకారులచే ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమాన్నిహనుమ జయంతి ఉత్సవ సమితి, మరియు వినాయక యువక సంఘం తమ్మడేపల్లి గ్రామస్తులు దేవాలయ ట్రస్ట్ కమిటీ మరియు ఆడ అడళిత కమిటీ వారిచే ఏర్పాటు చేసినట్లు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పునీతులు కావాలని ట్రస్ట్ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి కోరారు.

## ఎట్టకేలకు నీటి సమస్య పరిష్కారం

అగళి, మే 10 ప్రభాతవార్త

మండల పరిధిలోని రామాపురం గ్రామంలో మంచి నీటి సమస్యను ప్రజలు ఎదుర్కొంటున్న విషయాన్ని ఎమ్మెల్యే ఎంఎస్.రాజు, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి దృష్టికి గ్రామ యువత తీసుకెళ్లగా అందుకు స్పందించిన మిత్ర సంఘం వారు చొరవ తీసుకుని చెడిపోయిన తాగునీటి ట్యాంకు పరికరాలను మరమ్మత్తు చేయించి ఎన్టీఆర్ సుజల నీటిని ప్రజలకు ఆదివారం మధ్యాహ్నం నుంచి అందించడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎట్టకేలకు తమకు ఎమ్మెల్యే, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు, మండల టిడిపి నాయకులుచొరవ తీసుకుని చెడిపోయిన సిస్టన్‌ను సిద్దం చేయించి నీటిని అందిస్తున్నందుకు సంతోషం వ్యక్తం చేస్తూ, కృతజ్ఞతలు తెలియజేశారు.

## తూనికలు, కొలతల్లో మోసాలకు పాల్పడితే కఠిన చర్యలు

**-మార్కెట్లలో ధర్మకాటా ఏర్పాటు చేసిన తూనికలు కొలతల ఇన్‌స్పెక్టర్ -ఆర్టీసీ బస్టాండ్‌లో అధిక ధరలకు కూల్‌డ్రింక్స్ విక్రయంపై జరిమానా**

ఉరవకొండ, మే 10 ప్రభాతవార్త



చికెన్ మార్కెట్‌లో తూనికల యంత్రాన్ని పరిశీలిస్తున్న దృశ్యం



ఉరవకొండలో ధర్మకాటా ఏర్పాటు చేసి తూకాలను పరిశీలిస్తున్న తూనికలు కొలతలశాఖ ఇన్‌స్పెక్టర్ శంకర్

తూనికలు, కొలతల్లో వినియోగదారులను ఎవరైనా మోసం చేస్తే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తూనికలు, కొలతలశాఖ గుంతకల్లు డివిజనల్ ఇన్‌స్పెక్టర్ శంకర్ హెచ్చరించారు. ఆదివారం ఉదయం ఆయన పట్టణంలోని మటన్, చికెన్, చేపల మార్కెట్ తోపాటు గుంతకల్లు రోడ్డు, పాత బస్టాండ్ ప్రాంతాల్లో ధర్మకాటా ఏర్పాటు చేసి వ్యాపారుల తూనికలు, కొలతల యంత్రాలను తనిఖీ చేశారు. చేపల వి క్రయదారులు చేతికాటా యంత్రాలను వినియోగిస్తుండగా వాటిని స్వాధీనం చేసుకున్నారు. ఎలక్ట్రానిక్ తూనికల యంత్రాలను ఏర్పాటు చేసుకోవాలని లేనిపక్షంలో చర్యలు తప్పవని వ్యాపారులకు స్పష్టం చేశారు. కూల్ డ్రింకులను అధిక ధరలకు విక్రయిస్తు న్నారని ప్రయాణీకుల నుండి పిర్యాదు రావడంతో స్థానిక ఆర్టీసీ బస్టాండ్‌లో తమవారి చేత కూల్ డ్రింకులు కొనగోలు చేయగా 40 రూపాయల కూల్‌డ్రింక్ బాటిల్‌కు 45 రూపాయలు వసూళు చేయడంపై సదరు దుకాణం యజమానికి ఆర్టీసీ డిపో అధికారుల సమక్షంలోనే 3,000 రూపాయలు జరిమానా విధించి ఆన్‌లైన్ ద్వారా కట్టించారు. ఈ సందర్భంగా తూనికలు, కొలతలశాఖ ఇన్‌స్పెక్టర్ శంకర్ విలేఖరులతో మాట్లాడుతూ ఎవ్వరూ మ్యానువల్ కాటా యంత్రాలను వినియోగించరాదని ఎలక్ట్రానిక్ కాటా యంత్రాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. మ్యానువల్ కాటా యంత్రాల్లో లాక్ పిన్నులను తొలగించి కొందరు వినియోగదారులను మోసం చేస్తున్నట్లు తమ పరిశీలనలో వెల్లడైందన్నారు. ప్రతి వారం మార్కెట్లలో ధర్మకాటా ఏర్పాటు చేస్తున్నామని ఎవరైనా మోసాలకు పాల్పడితే చర్యలు తప్పవని స్పష్టం చేశారు.

## బస్సులో మరిచిపోయిన లగేజీని నిజాయితీగా అందించిన ఆర్టీసి సిబ్బంది

గుత్తి, మే 10 ప్రభాతవార్త



ప్రయాణికురాలికి లగేజీ అందచేస్తున్న దృశ్యం

అనంతపురం నుండి గుత్తికి ఆర్టీసి బస్సులో ప్రయాణిస్తూ లగేజి మరిపోయిన పామిడికి చెందిన అశ్విని అనే ప్రయాణీకురాలికి ఆర్టీసి సిబ్బంది ఆదివారం ఆమెకు క్షేమంగా లగేజిని అప్పగించి తమ నిజాయితీ చాటుకున్నారు. శనివారం రాత్రి అశ్విని పామిడికి బస్సులో వస్తూ లగేజ్ మరిచిపోయి దిగిపోయింది. తదుపరి ఆమె గుత్తి ఆర్టీసి బస్టాండ్‌కు ఫోన్ చేసి సమాచారం అందించింది. సదరు బస్సు కండక్టర్ శేఖర్ ఆమె లగేజీని స్థానిక ట్రాఫిక్ డిప్యూటీ సూపరింటెండెంట్‌కు అందించాడు. ఆయన ఆదివారం ఆ రూట్‌లో విధి నిర్వహణలో ఉన్న కండక్టర్ నాగేంద్ర ద్వారా సదరు ప్రయాణీకురాలికి లగేజీని పామిడిలో అప్పగించారు. ఈ మేరకు అశ్విని ఆర్టీసి సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.

## హాఫ్ మూన్ మోడల్ కార్యక్రమం

గుడిబండ మే 10 ప్రభాతవార్త



హాఫ్ మూన్ మోడల్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

మండల పరిధి లోని రాళ్ళపల్లి గ్రామంలో నాగ్నేద్రప్ప పొలంలో హాఫ్ మూన్ మోడల్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డిటిటి రమేష్ మాట్లాడుతూ హాఫ్ మూన్ మోడల్ అనేది వర్షపు నీటిని నిల్వ చేసేందుకు ఎత్తు భూముల్లో అమలు చేయబడే అత్యంత ప్రభావవంతమైన పద్ధతి అని ఈ మోడల్ను అర్ధచంద్రాకారంలో రూపొందించి, సుమారు 5 అడుగుల ఎత్తు మరియు 2 అడుగుల వెడల్పుతో నిర్మించారని ఈ విధానం వర్షపు నీటినిభూగర్భానికి చొచ్చుకుపోయేలాచేసి, భూమిలోతేమను నిలుపుతుందని, మొక్కజొన్న, అలసందపంటలు అలసంద,అభివృద్ధికి తోడ్పాటు అందుతుందని భూగర్భజలస్థాయిమెరుగవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంద్వారా రైతులకు నీటిపరిరక్షణ పద్ధతులపట్ల అవగాహన పెరిగింది. ఈ మోడలన్ను చూసిన రైతులు తమ భూముల్లో కూడా ఇదే విధానాన్ని అనుసరించాలని నిర్ణయించారని, ఈ ప్రయోగం శాస్త్రీయంగా విజయవంతమవుతుందని నిర్వాహకులు నమ్మకాన్ని వ్యక్తం చేశారని అన్నారు.

## రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన రైతు

డి.హిరేహాళ్ మే 10 ప్రభాతవార్త



రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ రైతు గాదిలింగ

వ్యవసాయ పనులు ముగించుకుని ఇంటికి వెళుతున్న రైతు గాదిలింగ(30)రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారని ఎస్.ఐ.గురుప్రసాద్ రెడ్డి తెలిపారు. ఆదివారం డి.హిరేహాళ్ మండలం హుసగుడం గ్రామం వద్ద ఉన్న తన పొలంలో వ్యవసాయ పనులు ముగించుకొని సాయంకాలం ఇంటికి వెళుతున్న సమయంలో తన మోటార్ సైకిల్ అదుపుతప్పి కిందపడిన ఘటనలో సంభవించిన రోడ్డు ప్రమాదంలో తలకు బలమైన గాయాలు తగిలాయని ఎస్.ఐ. చెప్పారు. పొరుగు రాష్ట్రం కర్ణాటక చిత్రదుర్గం జిల్లా తమ్మేనళ్ళి ఓబిళి కరిడిపల్లి గ్రామానికి చెందిన బాధిత రైతుకి మండల పరిధిలోని వసగుడం గ్రామం వద్ద ఉన్న తన సొంత పొలంలో వ్యవసాయ పనుల కోసం తన స్వగ్రామం నుండి వచ్చి పనులు ముగించుకొని తిరిగి వెళుతున్న సమయంలో ఈ ఘటన సంభవించినట్లు ఎస్.ఐ.తెలిపారు. రోడ్డు ప్రమాదంలో తలకు బలమైన గాయం తగిలి తీవ్రంగ గాయపడ్డ బాధిత రైతు కుటుంబ సభ్యులకు సమాచారం అందించి చికిత్స నిమిత్తం బళ్ళారి విమ్స ఆసుపత్రికి తరలించినట్లు ఎస్.ఐ.చెప్పారు.

# రాజకీయాలకు అతీతంగా లయన్స్‌క్లబ్ సేవా కార్యక్రమాలు

## - కంటిచూపు జీవిత గమ్యానికి మార్గాన్ని చూపిస్తుంది
## - లయన్స్‌క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ నల్లపాటి తిరుపతినాయుడు

పామిడి, మే 10 ప్రభాతవార్త

పేదరికాన్ని పారద్రోలటమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న లయన్స్‌క్లబ్ రాజకీయాలకు అతీతంగా సేవా కార్యక్రమాలను చేపడుతోందని ప్రభుత్వ ఆయూష్ సీనియర్ వైద్యాధికారి, ఆసంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ నల్లపాటి తిరుపతినాయుడు పేర్కొన్నారు. పట్టణంలోని శ్రీ వాసవి కళ్యాణ మండపం నందు లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో బెంగుళూరు శంకర కంటి ఆసుపత్రి, జిల్లా అంధత్వ నివారణ సంస్థ వారు ఆదివారం ఉచిత కంటి మెగా వైద్యశిభిరాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా డాక్టర్ నల్లపాటి తిరుపతి నాయుడు మాట్లాడుతూ కంటి చూపు బాగుండటం ద్వారనే ఎవరికి వారు తమ పనులను సులువుగా చేసుకోగలరని కంటిచూపు లేకుంటే జీవితం అంధకారమే అన్నారు.



కంటిచూపు మందగించిన వృద్దులను పరీక్షిస్తున్న కంటి వైద్యనిపుణులు.



కంటి పరీక్షల కోసం వచ్చిన వారికి అన్నదానం చేస్తున్న దృశ్యం

అధ్యక్షులు రఘువీర్‌రావు మాట్లాడుతూ కంటి చూపు మానవ జీవిత గమ్యానికి మార్గాన్ని చూపిస్తుందని తెలిపారు. లయన్స్‌క్లబ్ ద్వార ఆరోగ్యం పరంగా అనేక సేవా కార్యక్రమాలను చేపడుతూ తోటి వారిని సేవా దృక్పదం వైపుగా నడిపిస్తున్నామని తెలియజేశారు. శంకరకంటి ఆసుపత్రి కంటి వైద్యనిఫుణులు డాక్టర్ ప్రేరణ, డాక్టర్ డ్రిప్టీ మాట్లాడుతూ ప్రతిఒక్కరూ కళ్ళను నిర్లక్ష్యం చేయకుండా పరీక్షలను చేయించుకోవాలని సూచించారు. అనంతరం డాక్టర్ ప్రేరణ, డాక్టర్ డ్రిప్టీలు కంటి చూపు మంద గించిన 120 మందిని పరీక్షించి అందులో 80 మందిని ఆపరేషన్లకు రెఫర్ చేశారు. కంటి పరీక్షలను చేయిం చుకో వటానికి వచ్చిన ప్రజలతో శ్రీ వాసవి కళ్యాణ మండఫం కిటకిటలాడగా ఉచిత కంటి మెగా వైద్యశిభిరానికి విశేష స్పందన లభించి నట్లైంది. అధ్యక్షులు రఘువీర్‌రావు కంటి పరీక్షలు చేయి ంచుకోవటానికి వచ్చిన వారం దరికీ అన్నదానం చేశారు. ఈకార్యక్రమం లో లయన్స్‌క్లబ్ జిల్లా చైర్‌పర్సన్స్ డాక్టర్ మురళీకృష్ణ, డాక్టర్ శాంతిప్రియ, ప్రధా న కార్యదర్శి పత్రా శ్రీనివా సులు, కోశాదికారి ముండే షేక్షావలి, నిర్వాహకులు ఆర్ఎంపీ గంగశేఖర్, డైరెక్టర్లు వినోద్‌కుమార్, అమర్నాథ్‌రెడ్డి, పత్రా నరేష్, శంకరకంటి ఆసుపత్రి మేనేజర్ శివ, లక్ష్మి హాస్పిటల్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భావితరానికి పూర్వ విద్యార్థులు ఆదర్శంగా నిలవాలి

## - పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంలో ఉపాధ్యాయులు

పామిడి మే 10 ప్రభాతవార్త

భావితరానికి పూర్వ విద్యార్థులు ఆదర్శంగా నిలువాలని ఉపాధ్యాయులు సుబ్రమణ్యం, పోలయ్య, విజయ, ప్రసాద్ హితబోధ చేశారు. పట్టణంలోని టిసి ఉన్నత పాఠశాలలో ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని 1996-97లో 10వ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ పూర్వ విద్యార్థులంతా ఉన్నతమైన స్థానంలో ఉండటం అభినందించదగ్గ విషయమని వారంతా భావితరానికి ఆదర్శంగా నిలుస్తూ సేవా కార్యక్రమాలను చేపడుతూ సమాజాభివృద్దికి పాటుపడాల్సిన అవసరం ఎంతైనావుందన్నారు. దాదాపు 30 ఏళ్ళ అనంతరం ఎక్కడెక్కడో స్థిరపడ్డ వారంతా ఒకేచోట కలువటం గురువులుగా గుర్తుంచుకుని మమ్మల్ని ఇలాంటి అహ్లాదకర వాతావరణంలో సన్మానించటం జీవితంలో మరువలేనిదని తమకెంతగానో సంతోషాన్ని ఇచ్చిందన్నారు. ప్రపంచాన్ని శాసించ గలిగిన ఆయుదం చదువు ఒక్కటేనని అటువంటి లక్ష్యం నెరవేరాలంటే విద్యకు ఉన్న విలువ గురించి ప్రతిఒక్కరిలో అవగాహణ తీసుకురావాలని తెలిపారు. ఇంతటి మహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన పూర్వ విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యశించి తామంతా ఉన్నత స్థితిలో ఉన్నామంటూ ఇప్పుడున్న పరిస్థితుల్లో విలువలు మంటగలిసిపోయి చదువుకుంటున్నాము అని కాకుండా చదువుకొంటున్నామన్న పరిస్థితి దాపురించిందని పూర్వ విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. జీవితంలో పది మందిని బాధపెట్టి ఎదగటం గొప్ప కాదని.. పది మంది బాధను తీర్చి ఎదగటమే గొప్ప అంటూ అలనాడు గురువులు బోదించిన నీతి సూక్తులను ఆదర్శంగా తీసుకుని వివిద రంగాల్లో స్థిరపడిన మేమంతా ముందుకు సాగుతున్నామని వివరించారు. పూర్వ విద్యార్థులంతా తమ కుటుంబ సభ్యులతో పెద్దఎత్తున పూర్వ విద్యార్థుల సమ్మేళనానికి హాజరు కావటంతో టిసి ఉన్నత పాఠశాలలో పండుగ వాతవరణాన్ని తలపించింది.



ఉపాధ్యాయులతో పూర్వ విద్యార్థులు

# పామిడి మేజర్ పంచాయతీ స్థానాన్ని జనసేనపార్టీకి కేటాయించండి

## - మాజీ మంత్రి జనసేనపార్టీ నేత బాలినేని శ్రీనివాస్‌రెడ్డిని కోరిన ధనుంజయ

పామిడి, మే 10 ప్రభాతవార్త

రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో పామిడి మేజర్ పంచాయతీ సర్పంచ్ స్థానానికి జనసేనపార్టీ బలపరిచే అభ్యర్థికి అవకాశాన్ని కల్పించాలని ఆపార్టీ అధ్యక్షులు ధనుంజయ మాజీ మంత్రి బాలినేని శ్రీనివాస్‌రెడ్డి, ఉమ్మడి అనంతపురం జిల్లా అధ్యక్షులు టిసి వరుణ్‌ను కోరారు. ఈమేరకు జనసేనపార్టీ అధ్యక్షులు ధనుంజయ ఆదివారం అనంతపురంలో మాజీ మంత్రి బాలినేని శ్రీనివాస్‌రెడ్డి, ఉమ్మడి అనంతపురం జిల్లా అధ్యక్షులు టిసి వరుణ్‌ను కలిశారు. నియోజకవర్గాల పునర్విభజనలో పామిడి గుత్తి యాడికిని కలుపుకుని నియోజకవర్గాన్ని ఏర్పాటు చేయాలని, రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో ముఖ్యంగా పామిడి మేజర్ పంచాయతీ సర్పంచ్ స్థానాన్ని జనసేనపార్టీ బలపరిచే అభ్యర్థికి అవకాశాన్ని కల్పించి మండలంలోని మరికొన్ని గ్రామపంచాయతీలను కేటాయించాలని కోరటం జరిగిందన్నారు. స్థా నిక సంస్థల ఎన్నికల షెడ్యూ ల్ వెలువడి రిజర్వేష న్లను కేటాయించగానే సర్పంచులు, వార్డు మెం బరుగా పార్టీ బలపరిచిన వారికి సహాయ సహకారాలను అందిస్తూ గెలిపించుకునేందుకు కృషి చేస్తామని మాజీ మంత్రి బాలినేని శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా అధ్యక్షులు టిసి వరుణ్ తెలియజేసినట్లు ధనుంజయ వెల్లడించారు.



మాజీ మంత్రి బాలినేని శ్రీనివాస్‌రెడ్డితో ధనుంజయ

# జిల్లా వ్యాప్తంగా ఎన్‌రోల్‌మెంట్ డ్రైవ్‌ను విజయవంతం చేయాలి

## - యు.టి.ఎఫ్.జిల్లా అధ్యక్షులు కోటేశ్వరప్ప రాష్ట్ర ఆడిట్ కమిటీ మెంబర్ రమణయ్య పిలుపు

అనంతపురం న్యూటౌన్, మే 10 ప్రభాతవార్త

జిల్లా వ్యాప్తంగా ఎన్‌రోల్‌మెంట్ డ్రైవ్‌ను నిర్వహించి ప్రభుత్వ పాఠశాలల బలో పేతానికి కృషి చేయాలని జిల్లా యు.టి.యఫ్ క్యాడర్‌కు పిలుపు నిచ్చారు. ఈ రోజు బుక్కరాయసముద్రం మండలం భాగ్యనగర్ కాలనీ లో ఎన్‌రోల్‌మెంట్ డ్రైవ్ కార్యక్రమంలో జిల్లా యు.టి.ఎఫ్ అధ్యక్షులు కోటేశ్వరప్ప, రాష్ట్ర ఆడిట్ కమిటీ మెంబర్ రమణయ్యలు ఆదివారం ఉదయం భాగ్యనగర్‌లోని పాఠశాల పరిసర ప్రాంతాలలో ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బాబా ఫక్రుద్దీన్ సహకారంతో యు.టి.ఎఫ్ మండల అధ్యక్షులు మహమ్మద్ గౌస్, సీనియర్ నాయకులు బాబురావులు పాల్గొన్నారు. రమణయ్య మాట్లాడుతూ..ఒకటవ తరగతి నుండి పదవ తరగతి వరకు మీ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించండి ప్రభుత్వ పాఠశాలలను మన ప్రాంతంలో ఉండేటట్లు మనమంతా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్ర మంలో జిల్లా అధ్యక్షులు కోటేశ్వరప్ప, రాష్ట్ర ఆడిట్ కమిటీ మెంబర్ రమణయ్య, మండల బాధ్యులు మహమ్మద్ గౌస్, భాగ్యనగర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాబా ఫక్రుద్దీన్, సీనియర్ నాయకులు బాబురావు పాల్గొన్నారు.



ఎన్‌రోల్‌మెంట్ డ్రైవ్‌ను నిర్వహిస్తున్న దృశ్యం

# కూటమి పాలనలో గిరిజనులకు రక్షణ కరువు

## - మైనర్ గిరిజన బాలికను కిడ్నాప్ చేసినా స్పందించరా..?
## - మైనార్టీ ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్‌నాయక్

అనంతపురం సిటీ, మే 10 ప్రభాతవార్త

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి గిరిజనులకు రక్షణ కరువైందని వైసిపి ఎస్టీ సెల్ విభాగం అధ్యక్షులు శ్రీనివాస్‌నాయక్ విమర్శించారు. జిల్లా వైసిపి కార్యాలయంలో ఆదివారం ఆయన ఎస్టీ సెల్ నేతలతో కలిసి విలేకర్లతో మాట్లాడుతూ.. జిల్లాలోని ఆత్మకూరు మండలం గొరిగిండ్ల గ్రామంలో గిరిజన మైనర్ బాలికను అదే గ్రామానికి చెందిన పోతులయ్య, అతని కుటుంబ సభ్యులు కిడ్నాప్ చేసినా పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆయన విమర్శించారు. గత ఏడాది సెప్టెంబర్‌లో గిరిజన మైనర్ బాలికను అపహరించగా అప్పట్లో బాధిత కుటుంబీకులు ఫిర్యాదు చేయగా పోలీసులు బాలికను అప్పగించారన్నారు. అయితే మరోమారు మాయమాటలు చెప్పి బాలికను తీసుకెళ్లారని, పోలీసులకు ఫిర్యాదు చేస్తే నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆయన మండి పడ్డారు. గిరిజన మైనర్ బాలిక అదృశ్య ఘటనపై పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరించి బాలికను కాపాడాలని ఆయన డిమాండ్ చేశారు.



మాట్లాడుతున్న వైసిపి ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్‌నాయక్

బాధిత కుటుంబానికి న్యాయం జరగకుంటే గిరిజన సంఘాలతో కలిసి ఉద్యమిస్తామని ఆయన హెచ్చరించారు. విలేకర్ల సమావేశంలో గోరంట్ల జడ్పిటిసి పాలే జయరామ్‌నాయక్, జిల్లా ఎస్టీ సెల్ ఉపాధ్యక్షులు గోవిందునాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి రాజునాయక్, నగరాధ్యక్షులు గుజ్జల శివయ్య తదితరులు పాల్గొన్నారు.

# మాల మహానాడు ఆధ్వర్యంలో ఘనంగా పివి రావు జయంతి వేడుకలు

అనంతపురం రూరల్, మే 10 ప్రభాతవార్త:

ఆంధ్రప్రదేశ్ మాల మహానాడు నాయకుల ఆధ్వర్యంలో పివి రావు 77వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి జయంతి వేడుకలను ఘనంగా జరుపుకోవడంజరిగిన దన్నారు. సభ్యులు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వి రావు ఆశయాలను ముందుకు తీసుకెళ్తామని అదే విధంగా జాతి ప్రయోజనాల కోసం ఆయన బాటలో నడుస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎంఎస్ఐవిరాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కోట్ల గంగాధర్,సామాజిక న్యాయ ఉద్యమ వేదిక డాక్టర్ దాసరి ఆదినారాయణ, ఏపీ ఎమ్మెస్ ఐ వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జావాజీ రామన్న,ఏపీ మాల మహానాడు జిల్లా అధ్యక్షులు సుగమంచి శ్రీనివాసులు,జిల్లా ఉపాధ్యక్షులు ఇం డ్ల రమేష్ బాబు,నగర కార్యదర్శి సురేంద్ర,జిల్లా మహిళా అధ్యక్షురాలు ఉరుముల సుమలత, కురుగుంట మైలారప్ప మరియు అన్నవరపు కిషోర్ జిల్లా మాల మహానాడు అధ్యక్షులు ఓబుల రాజు, మహిళా అధ్యక్షురాలు రమాదేవి,జిల్లా ప్రధాన కార్యదర్శి గొద్దుమర్రి ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.



పివి రావు చిత్రపటానికి నివాళుల ర్పిస్తున్న మాల మహానాడు నాయకులు

# విజయ్ తమిళనాడు సిఎం కావడం పట్ల ఎంఆర్‌పిఎస్ సంబరాలు

తాడిపత్రిటౌన్, మే 10 ప్రభాతవార్త

టివికె అధినేత జోసఫ్ విజయ్ తమిళనాడు ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయడం పట్ల ఎంఆర్‌పిఎస్ నాయకులు ఆదివారం తాడిపత్రి పట్టణంలో సంబరాలు జరుపుకున్నారు. దళిత నేత అయిన విజయ్ సొంతంగా పార్టీ పెట్టి చరిత్రలో మొట్టమొదటిసారి ముఖ్యమంత్రి పీఠాన్ని అధిష్టించడంపై ఆంధ్రప్రదేశ్ ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు పిఎం రామాంజనేయులు ఆధ్వర్యంలో తాడిపత్రిలో సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా తాడిపత్రి ఆర్టీసి బస్టాండ్ సమీపంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద బాణసంచా కాల్చి, కేక్ కట్ చేసి తమిళనాడు నూతన సిఎం జోసఫ్ విజయ్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ సీనియర్ నాయకులు రామ్మోహన్, పెద్దిరాజు, ఏపి ఎంఆర్‌పిఎస్ ఎంఎస్ఎఫ్ ఇన్‌చార్జ్ ఆర్.గంగరాజు, ఏపి ఎంఆర్‌పిఎస్ రాయలసీమ జిల్లాల కార్యదర్శి టి.సూర్యనారాయణ, శివ, ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.



సంబరాలు చేసు కుంటున్న ఎంఆర్‌పిఎస్ నాయకులు

# మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోండి

## నేడు కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక - రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం
## జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి న- జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

అనంతపురం కలెక్టరేట్ మే 10 ప్రభాతవార్త

మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునన్నారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్ వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. రెవెన్యూ పరిధిలోని అన్ని ఫిర్యాదుల పరిష్కార అధికారుల కార్యాలయాలలో మీకోసం టోల్ ఫ్రీ హెల్ప్‌లైన్ నంబర్ 1100 అనే బ్యానర్‌ను ఏర్పాటు చేయాలన్నారు. నేడు అనగా సోమవారం అనం తపురం కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక , రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్లోని రెవెన్యూ భవనంలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికా రులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్ర మంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీలను అందజేయాలన్నారు. రిపీటెడ్ అర్జీదారులు పాత రసీదును తీసుకురావాలన్నారు. జిల్లా ప్రజలు పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.



జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్

# నేడు డయల్ యువర్ ఎపిఎస్పిడిసిఎల్ సిఎండి: ఏపీఎస్పీడీసీఎల్ సిఎండి శివశంకర్

అనంతపురం కలెక్టరేట్ మే 10 ప్రభాతవార్త

విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారం కోసం నేడు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 ,30 గంటల వరకు డయల్ యువర్ ఎపిఎస్పిడిసిఎల్ సిఎండి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆ సంస్థ చైర్మన్ , మేనేజింగ్ డైరెక్టర్ శివశంకర్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రతి సోమవారం నిర్వహించే డయల్ యువర్ సిఎండి కార్యక్రమం ద్వారా అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లా , తిరుపతి, చిత్తూరు, నెల్లూరు, కడప, అన్నమయ్య, కర్నూలు, నంద్యాల జిల్లాల నుంచి వినియోగదారులు మొబైల్ నంబరు: 8977716661కు కాల్ చేసి తమ విద్యుత్ సమస్యలను సిఎండి దృష్టికి తీసుకురావచ్చని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా తమ విద్యుత్ సమస్యలను సిఎండి దృష్టికి తీసుకురాదలచిన వినియోగదారులు తమ వద్ద విద్యుత్ సర్వీసు నంబరు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని కోరారు. సర్కిల్ స్థాయిలోనూ డయల్ యువర్ ఎస్ఈ డయల్ యువర్ ఏపీఎస్పీడీసీఎల్ సిఎండి కార్యక్రమంతో పాటు సర్కిల్ స్థాయిలో కూడా ప్రతి సోమవారం ఉదయం 8:30 నుంచి 9:30 వరకు డయల్ యువర్ ఎస్ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని సిఎండి తెలిపారు. జిల్లాస్థాయిలో తమ విద్యుత్ సమస్యలను సూపరింటెండింగ్ ఇంజనీర్ దృష్టికి తీసుకువచ్చే ందుకు వీలుగా వినియోగదారులు ఈ క్రింద పేర్కొన్న నంబర్లకు కాల్ చేయవచ్చునని తెలియజేశారు.తిరుపతి: 8712652679, చిత్తూరు: 7993147979,నెల్లూరు: 0861 2320427, అన్నమయ్య: 9440817 449 ,కడప: 0856224 2457, కర్నూలు: 7382614308 ,నంద్యాల: 7382618976, అనంతపురం: 9154790350 ,శ్రీసత్యసాయి జిల్లా 9963707847,ఈ సదవకా శాన్ని విద్యుత్తు వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు



ఈఎండి శివశంకర్

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

యాడికి, మే 10 ప్రభాతవార్త

మండలంలోని రాయలచెరువు జెడ్‌పిహెచ్ఎస్ స్కూల్‌లో 20 సంవత్సరాల క్రితం విద్యను అభ్యసించిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం కార్య క్రమాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఇందులో భాగంగా తమకు విద్యను బోధించిన ఉపాధ్యాయులకు పుష్పాలతో స్వాగతం పలకడం పట్ల ఉపాధ్యాయులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఇందులో భాగంగా ఆనాటి జ్ఞాపకాలని ఉపాధ్యాయులతో పంచుకుంటూ వారు చేసిన అల్లరిని గుర్తు చేస్తూ ఉపాధ్యాయులు దండించిన విధానాన్ని గుర్తుచేస్తూ ప్రస్తుతమున్న తమ స్థానాలని తెలియజేస్తూ ఘనంగా కార్యక్రమాన్ని జరుపుకున్నారు. అనంతరం ఉపాధ్యాయులను శాలువాలు, పూలమాలలతో సన్మానించి వారి ఆశీర్వాదం తీసుకున్నారు. ఇందులో భాగం గా ఉపాధ్యాయులు విద్యార్థుల తో కలిసి చిందులు వేయడం పూర్వ విద్యార్థులకు మరింత ఆనందాన్ని ఇచ్చింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, దాదాపు 90 మంది పూర్వ విద్యార్థులతో పాటు వారి కుటుంబసభ్యులు పాల్గొన్నారు. ఈ కార్ యక్రమం విజయవంతం కావడానికి రాజశేఖర్, రమేష్, హరి, అంజి, రవీంద్ర, శోభారాణి, మల్లేశ్వరి, తదితరులు సహకారం అందించారు.



ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వవిద్యార్థులు

# నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలి

## - జిల్లాలో రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్



నేరప్రవృత్తి కలిగిన వారికి కౌన్సిలింగ్ ఇస్తున్న దృశ్యం

అనంతపురం క్రైమ్ మే 10 ప్రభాతవార్త

నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని పోలీసులు సూచించారు. జిల్లా ఎస్పీ జగదీష్ ఆదేశాలతో ఆదివారం జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలోని నేర ప్రవృత్తి కలిగిన వారికి తమదైన శైలిలో కౌన్సిలింగ్ ఇచ్చారు. నేరాల నియంత్రణ, శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసు అధికారులు ఆయా పోలీసు స్టేషన్ల పరిధిల్లోని రౌడీ షీటర్లకు, నేరచరిత్ర గలవారికి చెడు నడత కలిగిన వ్యక్తులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. సత్ప్రవర్తనతో జీవించాలన్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలన్నారు. తీరు మారకపోతే చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. నేర ప్రవృత్తికి స్వస్తి పలికి సత్ప్రవర్తనతో జీవించాలని రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ చేశారు.

# చిన్న జలాలపురంలో తాగునీటి సమస్యను తీర్చండి

శింగనమల,

మే 10 ప్రభాతవార్త

మండల పరిధిలోని చిన్న జలాలపురం గ్రామంలో గత మూడు నెలలుగా తాగునీరు రాక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని గ్రామస్తులు ఆదివారం ఖాళీబిందెలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పలు మార్లు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినా పరిష్కరిం చలేద ని, మహిళలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు, అధికారులు స్పందించి నీటి సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా వైఎస్ ఆర్ సిపి నాగలగుడ్డం దాసరి వెంకటరమణ మాట్లాడుతూ.. వెస్ట్ నర్సాపురం పంచాయితీ పరిధిలో నెలకొన్న తాగునీటి సమస్యను వెంటనే పరిష్కరిం చాలని లేనిచో సమస్యను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని ఆయన తెలిపారు.



ఖాళీబిందెలతో నిరసన తెలుపుతున్న గ్రామస్తులు

# 12న డెడికేటెడ్ కమిషన్ చైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రా జిల్లా పర్యటన

అనంతపురం, మే 10 ప్రభాతవార్త బ్యూరో

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని గ్రామీణ, పట్టణ ప్రాంత స్థానిక సంస్థలలో బి.సి.ల రిజర్వేషన్లపై అధ్యయనం కొరకు ఏర్పాటు చేయబడిన డెడికేటెడ్ కమిషన్ చైర్మన్ రాజీవ్‌రంజన్ మిశ్రా అనంతపురము జిల్లా పర్యటనలో భాగంగా మే11 సోమవారం రాత్రి అనంతపురము పట్టణం చేరుకుని రాత్రి బస చేస్తారని, మరుసటి దినం 12వ తేది మంగళవారం నాడు ఉదయం 10 గం.ల నుండి మధ్యాహ్నం 1గం.ల వరకు కలెక్టరేట్ రెవెన్యూ భవనములో కుల సంఘాలు, పౌర సమాజ సంస్థలు, ప్రజా ప్రతినిధులు, సాధారణ ప్రజల నుండి వినతులు, విజ్ఞాపనలను డెడికేటెడ్ కమిషన్ స్వీకరించనున్నారని, జిల్లాలోని ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని అనంతపురము జిల్లా బిసి సంక్షేమ శాఖ అధికారిణి కుష్బూ కొఠారి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.


12న డెడికేటెడ్ కమిషన్ చైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రా జిల్లా పర్యటన

అనంతపురం, మే 10 ప్రభాతవార్త బ్యూరో

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని గ్రామీణ, పట్టణ ప్రాంత స్థానిక సంస్థలలో బి.సి.ల రిజర్వేషన్లపై అధ్యయనం కొరకు ఏర్పాటు చేయబడిన డెడికేటెడ్ కమిషన్ చైర్మన్ రాజీవ్‌రంజన్ మిశ్రా అనంతపురము జిల్లా పర్యటనలో భాగంగా మే11 సోమవారం రాత్రి అనంతపురము పట్టణం చేరుకుని రాత్రి బస చేస్తారని, మరుసటి దినం 12వ తేది మంగళవారం నాడు ఉదయం 10 గం.ల నుండి మధ్యాహ్నం 1గం.ల వరకు కలెక్టరేట్ రెవెన్యూ భవనములో కుల సంఘాలు, పౌర సమాజ సంస్థలు, ప్రజా ప్రతినిధులు, సాధారణ ప్రజల నుండి వినతులు, విజ్ఞాపనలను డెడికేటెడ్ కమిషన్ స్వీకరిం చనున్నారని, జిల్లాలోని ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని అనంతపురము జిల్లా బిసి సంక్షేమ శాఖ అధికారిణి కుష్బూ కొఠారి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.


# జిల్లా కలెక్టర్‌కు రైతు కష్టాలను వివరిద్దాం

## - మాజీ మంత్రి, నియోజకవర్గ సమన్వయ కర్త డా.సాకే శైలజానాథ్

శింగనమల,

మే 10 ప్రభాతవార్త

శింగనమల నియోజకవర్గంలో అన్నదాతల ఆవేదనను నేడు (సోమవారం) జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్దామని మాజీ మంత్రి, నియోజకవర్గ సమన్వయ కర్త డా.సాకే శైలజానాథ్ పేర్కొన్నారు. ఆదివారం ఆయన పత్రికా ప్రకటన విడుదల చేస్తూ ఈ నెల 11వ తేది సోమవారం ఉదయం 11 గంటలకు జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో అన్నదాతలతో కలిసి జిల్లా కలెక్టర్‌కు ఈ ప్రభుత్వం రైతులకు గిట్టుబాటు ధరను కల్పించి రైతులు పండించిన పంటను వెంటనే కొనుగోలు చేసే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొద్దామని, ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములై అన్నదాతకు అండగా నిలుద్దామని అన్నారు.



మాట్లాడు తున్న డా.సాకే శైలజా నాథ్

# వివాహ వేడుకకు హాజరైన వంశీగోకుల్‌రెడ్డి

శింగనమల,

మే 10 ప్రభాతవార్త

మండల పరిధిలోని తరిమెల గ్రామంలో ఆదివారం మంగళ రాము కుమా రుడు మోహన్ వివాహ వేడుకకు వైఎస్ఆర్‌సిపి రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తరిమెల వంశీగోకుళ్‌రెడ్డి హాజరై నూతన వధువరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట వైఎస్ఆర్‌సిపి నాయకులు మధురెడ్డి, పుల్లయ్య, బిల్లగండ్ల ఓబులేసు, బోయ ఆదినారాయణ, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



నూతన వధువరులను ఆశీర్వదిస్తున్న తరిమెల వంశీగోకుళ్‌రెడ్డి

# ఎమ్మెల్యే కందికుంటపై తప్పుడు ప్రచారం ఆపాలి

## - తెలుగు యువత మండల అధ్యక్షుడు కావాడి ప్రవీణ్‌కుమార్

తనకల్లు, మే 10 ప్రభాతవార్త

కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ప్రతిష్టను దెబ్బతీయాలనే ఉద్దేశ్యంతో కొన్ని మీడియా వర్గాలు కావాలనే తప్పుడు ప్రచారాలకు పాల్పడు తున్నాయని తెలుగు యువత మండల అధ్యక్షుడు కావాడి ప్రవీణ్‌కుమార్ మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒడిసి మండలంలో నమోదైన పోలీసు కేసుకు సంబంధించి వైసీపీకి చెందిన వ్యక్తిని టీడీపీ కార్యకర్తగా చిత్రీకరించడం పూర్తిగా రాజకీయ దురుద్దేశంతో చేసిన ప్రయ త్నమని ఆయన ఆరోపించారు. ఇది ప్రజలను తప్పుదారి పట్టించే కుట్రలో భాగమని విమర్శించారు. ఎమ్మెల్యేతో ఫోటోలు దిగినంత మాత్రాన ఎవరికైనా పార్టీ ముద్ర వేయడం హాస్యాస్పదమని పేర్కొన్నారు. కదిరి ఎమ్మెల్యేపై అసత్య కథనాలు ప్రచారం చేస్తూ కొందరు రాజకీయ నాయకుల ప్రేరణతో వ్యవహరిస్తుండడం బాధాకరమన్నారు. ప్రజలు అన్ని విషయాలను గమనిస్తున్నారని, తప్పుడు ప్రచారాలకు త్వరలోనే ప్రజలే గట్టి సమాధానం చెబుతారని హెచ్చరించారు. వాస్తవాలను నిర్ధారించకుండా అసత్య కథనాలు ప్రచురించిన వారిపై న్యాయ నిపుణుల సలహాతో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజలను మభ్యపెట్టే రాజకీయ కుతంత్రాలు ఇక సాగవని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత నాయ కులు షేక్ మహబూబ్‌బాష, పులికంటి నరసింహులు, తదితరులు పాల్గొన్నారు.



కావాడి ప్రవీణ్ కుమార్

# ఆస్తినష్టంతో పాటు బెదిరించారని పోలీసులకు ఫిర్యాదు

పుట్లూరు, మే 10 ప్రభాతవార్త

తమ వ్యవసాయ పొలంలోకి అక్రమంగా ప్రవేశించి ఆస్తినష్టం కలిగించడంతో పాటు తమను బెదిరించారని పరిమి సోమశేఖర్‌నాయుడు అనే వ్యక్తి ఆదివారం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ సందర్భంగా పరిమి సోమశేఖర్‌నాయుడు మాట్లాడుతూ వెంకటరమణ, చైతన్య, కృష్ణంనాయుడు, రామానాయుడు, గన్నెవారిపల్లి నారాయణస్వామి మరికొందరు కలిసి అరకటివేముల గ్రామంలోని తమ వ్యవసాయ భూమిలో అక్రమంగా ప్రవేశించి జెసిబి సాయంతో రస్తా, డ్రిప్ ఇరిగేషన్ పైపులు, నీటి పైపులు మరియు ఇతర వ్యవసాయ పనిముట్లను ధ్వంసం చేసి ఆర్థిక నష్టం కలిగించారన్నారు. అలాగే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవలసి వస్తుందని వారు బెదిరించారని ఫిర్యాదులో పేర్కొన్నాడు. పరిమి సోమశేఖర్‌నాయుడు ఫిర్యాదు మేరకు వారిపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

04ATP10_04ATP10.qxd 10-05-2026 PM 10:49 Page 1



# బీటీపీ ఆయకట్టుదారులను అభినందించిన ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు





బిటిపి ఆయాకట్టు దారులు రైతులతో దృశ్యాలు

గుమ్మఘట్ట మే 10 ప్రభాతవార్త

వరి సాగులో రికార్డు స్థాయి దిగుబడులు సాధించి ఆదర్శంగా నిలిచిన రైతులను రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు అభినందించారు. ఆదివారం ఆయన గుమ్మగట్ట మండలం, కలుగోడు గ్రామంలో భైరవాణి తిప్ప ప్రాజెక్ట్ ఆయకట్టు పరిధిలో సాగైన వరి పంటను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో కలిసి పంట పొలాల్లో కలియతి రిగిన ఆయన, వరి సాగు అనుభవాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... రైతులు పురుగు మందుల వాడకాన్ని తగ్గించి, కేవలం ఎరువులతో శాస్త్రీయ పద్ధతులను అనుసరించడం వల్లే నాణ్యమైన అధిక దిగుబడులు సాధ్యమయ్యాయని పేర్కొన్నారు. రైతు సంతోషంగా ఉంటేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని, కష్టపడి వ్యవసాయం చేస్తూ తోటి రైతులకు వీరు స్ఫూర్తిగా నిలుస్తున్నారని కొనియాడారు.

ఈ ఏడాది ఆయక ట్టుకు సకాలంలో సాగునీరు అందడం వల్ల రైతులు మెరుగైన ఫలితాలు సాధించగ లిగారని, సాగునీటి నిర్వహణలో అధికారులు, ఆయకట్టుదారులు సమన్వ యంతో పనిచేశారని తెలిపారు. తుంగభద్ర ప్రాజెక్టు గేట్ల మరమ్మతుల కారణంగా ఈసారి రబీ సీజన్‌లో ఎడమ కాలువలకు సాగునీరు విడుదల చేయలేదని, దీనివల్ల కనేకల్లు, బీటీపీ పరిధిలో పండిన పంటకు మార్కెట్‌లో విపరీతమైన డిమాండ్ పెరిగిందని ఎమ్మెల్యే వివరించారు. స్థానిక వ్యాపారులతో పాటు కర్ణాటక నుంచి కూడా వ్యాపారులు వస్తుండటంతో, ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర కంటే బహిరంగ మార్కెట్లోనే అధిక ధర లభిస్తోందని ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఎకరాకు సగటున 45 నుండి 50 బస్తాల దిగుబడి రాగా, కొందరు రైతులు ఏకంగా 63 బస్తాల వరకు దిగుబడి సాధించడం విశేషమన్నారు. పంట నాణ్యత మెరుగ్గా ఉండటంతో వ్యాపారులు నేరుగా రైతుల వద్దకే వచ్చి కొనుగోలు చేస్తున్నారని, దీనివల్ల రైతులకు గిట్టుబాటు ధర లభించి లాభదాయక పరిస్థితులు ఏర్పడ్డాయని చెప్పారు. సక్రమంగా నీటి సరఫరా అందించిన అధికారులకు ధన్యవాదాలు తెలియజేశారు. చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం రైతులకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ కాలువ సన్నన్న, మార్కెట్ యార్డ్ ఛైర్మన్ హనుమంత రెడ్డి, వైస్ ఛైర్మన్ దానవేంద్ర, కెపి దొడ్డి నాగరాజు మాజీ కన్వీనర్ గిరిమల్లప్ప,బెలోడు సంజీవ మాజీ సర్పంచ్ నాగరాజు, యన్ తిమ్మ ప్ప కుమార్ రెడ్డి, శ్రీరాములు కాలువ ఛైర్మన్ కాలువ రాజు, పైదొడ్డి రాజు,మూర్తి అంజి శివరాజు, సదాశివ, మల్లారెడ్డి తదితరులు నాయకులు పాల్గొన్నారు.

# లోకేష్ పర్యటనను సక్సెస్ చేద్దాం

## పార్టీ శ్రేణులకు ఎమ్మెల్యే దగ్గుపాటి పిలుపు



పార్టీ ఆఫీస్ లో శ్రేణులతో సమావేశమైన ఎమ్మెల్యే



సభా వేదికను పరిశీలిస్తున్న దృశ్యం

అనంతపురం క్రైమ్ మే 10 ప్రభాతవార్త

టీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పర్యటనను సక్సెస్ చేయాలని పార్టీ శ్రేణులకు అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పిలుపునిచ్చారు. లోకేష్ ఈనెల 14, 15 తేదీల్లో ఉమ్మడి జిల్లాలో పర్యటించనున్నారన్నారు. 14న సాయంత్రం అనంతపురం చేరుకొని ఆర్డిటికీ ఎఫ్.సి.ఆర్.ఏ రెన్యువల్ జరిగిన నేపథ్యంలో ఆ సంస్థ నిర్వాహకులు మంచో ఫెర్రర్, అన్నే ఫెర్రర్ కలవనున్నారన్నారు. నియోజకవర్గ పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం కానున్నారన్నారు. ఈ సమావేశానికి ఏర్పాట్లు, ఇతర అంశాలపై టిడిపి ఆఫీస్ నందు ఎమ్మెల్యే దగ్గుపాటి నాయకులతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో క్లస్టర్, యూనిట్ ఇన్చార్జులు, కార్పొరేషన్ డైరెక్టర్లు, వివిధ విభాగాల నాయకులు పాల్గొన్నారు. పర్యటనను విజయవంతం చేసేలా ప్రతి నాయకుడు, కార్యకర్త చొరవ తీసుకోవాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచించారు. ఈ కార్యక్రమం అనంతరం మంత్రి లోకేష్ సమావేశం నిర్వహించనున్న సభాస్థలిని పరిశీలించారు. విజయవాడ నుంచి వచ్చిన మంత్రి లోకేష్ టీంతో కలిసి ఆయన మైదానంలో ఏర్పాట్లను పరిశీలించారు. శ్రీనగర్ కాలనీలోని గల్లా టౌన్ షిప్ మైదానం వేదిక సమా వేశం జరుగుతుందన్నారు. సమావేశంలో ఎంత మంది పాల్గొంటారు, ఏర్పాటు చేయాల్సిన సౌకర్యాలు గురించి చర్చిం చారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శులు తలారి ఆదినారాయణ, తేజస్విని, టిడిపి నగర అధ్య క్షుడు సుధాకర్ యాదవ్, ప్రధాన కార్యదర్శి ఫిరోజ్ అహ్మద్, క్లస్టర్ ఇంచార్జ్ లు సరిపూటి రమణ, రాజారావు, డిష్ నాగరాజు, గోపాల్ గౌడ్, వన్నూరప్ప, సాకే లక్ష్మీనర సింహ, చేపల హరి, కృష్ణం రఘు, పొట్లూరి కేశవ నాయుడు, కాయగూరల శ్రీధర్, కార్పొరేషన్ డైరెక్టర్లు రంగాచారి, బెస్త పవన్ కుమార్, పి ఎల్ ఎన్ మూర్తి, పోతుల లక్ష్మీ నరసింహులు, కడియాల కొండన్న, పరమేశ్వర్ టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తలకు అండగా ఉంటూ ప్రజా సమస్యలపై పోరాడుతాం

## - మాజీ మంత్రి నియోజకవర్గ సమన్వయ కర్త డా.సాకే శైలజానాథ్



మాట్లాడుతున్న మాజీ మంత్రి సాకే శైలజానాత్



ప్రసంగిస్తున్న వైఎస్ఆర్‌సిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి



హాజరైన వైఎస్ఆర్‌సిపి నాయకులు, కార్యకర్తలు



వైఎస్ఆర్‌సిపి పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

శింగనమల, మే 10 ప్రభాతవార్త

ప్రజా సమస్యల పరిష్కారమే మా ప్రధాన లక్ష్యమని, వైఎస్ఆర్‌సిపి పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడు అండగా నిలుస్తామని, మాజీ మంత్రి, నియోజకవర్గ సమన్వయ కర్త సాకే శైలజానాథ్ పేర్కొన్నారు. ఆదివారం మండల కేంద్రంలో వైఎస్ఆర్‌సిపి నూతన కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డితో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పోరాటాలకు పుట్టిన గడ్డ శింగనమల అని ప్రజల హక్కుల కోసం, రైతులసమస్యల పరిష్కారం కోసం శింగనమల ప్రాంత ప్రజలు ఎప్పుడు ముందుండి పోరాడుతూ ఉంటామన్నారు. అన్యాయం జరిగిన ప్రతిసారి ప్రజల తరుపున గళమెత్తిన నేల శింగనమలదని తెలిపారు. గత వైఎస్ఆర్‌సిపి ప్రభుత్వ హయాంలో మా జీ ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి రాష్ట్రాన్ని అభివృద్ధి పతంలో నడిపించాలన్నారు. రైతులు, మహిళలు, విద్యార్థులు, నిరుద్యోగ యువ త కోసం ప్రవేశ పెట్టిన పథకాల ద్వారా ప్రతి కుటుంబానికి మేలు జరిగిందన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ లు అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తోందని ఆమె విమర్శించారు. రైతులకు అవసరమైన మద్దతు ధర, పంట నష్ట పరిహారం, సాగు నీటి సౌకర్యాలు కల్పించడంలో పూర్తిగా విఫలమైందన్నారు. రాష్ట్ర ప్రయోజనాలను పక్కనపెట్టి స్వప్రయో జనాల కోసం పని చేస్తూ ప్రజల సమస్యలను పట్టించుకోవడం లేదని ఆరోపించారు. అనంతరం మాజీ మంత్రి డా.సాకే శైలజానాథ్ మాట్లాడుతూ.. పార్టీ కార్యకర్తలు, నాయకులు సమన్వయంతో పని చేయడానికి ఈ కార్యాలయం ఒక వేదికగా నిలుస్తుందని ఆకాంక్షించారు. కార్యకర్తలే పార్టీకి వెన్నముఖ అని వారి సమస్యల పరిష్కా రానికి ప్రజా పోరాటాలకు ఈ వేదిక అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలని, నియోజక వర్గంలోని ప్రతి గడపకు పార్టీ సిద్దాంతాలను తీసుకెళ్లాలని ఆయన పిలుపు నిచ్చారు. ప్రజా సమస్యలపై వైఎస్ఆర్‌సిపి నిరంతరం పోరాటాలను కొనసా గిస్తుందని, కార్య కర్తలకు ఎల్లప్పుడు అండగా ఉంటామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్ర మంలో మాజీ నియోజకవర్గ సమన్వయ కర్త ఎం.వీరాం జినేయులు, వైఎస్ఆర్‌సిపి రాష్ట్ర నాయకులు బొమ్మన శ్రీరామిరెడ్డి, తరిమెల వంశీగోకుల్‌రెడ్డి, వైఎస్ఆర్‌సిపి మండల కన్వీనర్ పరందామరెడ్డి, వైఎస్ఆర్ సిపి యూత్‌నాయకులు డా.రిత్విక్, ఎన్‌వి.నారాయణ, బండి లలితా కళ్యాణి, దాసరి వెంకటరమణ, దుద్దుకుంట భాస్కర్‌రెడ్డి, గొల్లారెడ్డి, ఉల్లికల్లు వెంకట నారాయణ, బెస్త గోపాల్, శెట్టిపల్లి నరసింహారెడ్డి, శివపురం తిరుపతయ్య, రమణారెడ్డి, పెద్ద వెంకటప్ప, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కమర్షియల్ టాక్స్ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం

## - ఏపీ ఎన్జీ జీవోస్ రాష్ట్ర నేతలకు ఘన సన్మానం




రాష్ట్ర నేతలను సన్మానిస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, మే 10 ప్రభాతవార్త

ది కమర్షియల్ టాక్సెస్ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్, అమరావతి ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షులు భవనారి వెంకటేశ్‌బాబు అధ్యక్షతన రాష్ట్ర కార్యవర్గ సమావేశం ఏపీ ఎన్జీ జీవో హోమ్ విజయవాడలో ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశంలో ఏపీ ఎన్జీ జీవోస్ రాష్ట్ర అధ్యక్షులు అలపర్తి విద్యాసాగర్‌ని, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి.వి.రమణని, కమర్షియల్ టాక్సెస్ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ తరఫున ఘనంగా సన్మానించారు.

ఈ సందర్భంగా వాణిజ్య పన్నుల శాఖ ఉద్యోగులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఏపీ ఎన్జీ జీవోస్ రాష్ట్ర నేతల దృష్టికి తీసుకువెళ్లారు. పరిపాలనాపరమైన అనేక మార్పులు తీసుకువస్తూ, కింది స్థాయి ఉద్యోగులను ప్రోత్సహిస్తూ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డేటా అనలిటిక్స్ ఉపయోగించి రాష్ట్ర ఆదాయం పెంపునకు కృషి చేస్తున్నారు. ఒక్క రూపాయి ఖర్చు లేకుండా డిప్యూటీ అసిస్టెంట్ కమిషనర్ నుండి జాయింట్ కమిషనర్ల వరకు కూర్చున్న చోటుకే బదిలీ ఉత్తర్వులు అందజేసిన ఘనత ఆయనకే దక్కుతుంది. కమర్షియల్ టాక్సెస్ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షులు భవనారి వెంకటేశ్ బాబు, ప్రధాన కార్యదర్శి కొప్పో లు సుధాకర్ రావు సమర్థవంతంగా ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తున్నా రని అభినందించారు. 26 జిల్లాలలో ఏపీ ఎన్జీజీ జీవోస్ సంఘం, జేఏసీ లలో కమర్షియల్ టాక్సెస్ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ సభ్యులకు వివిధ పద వులు కేటాయించినట్లు ఏపీ ఎన్జీ జీవోస్ అధ్యక్షులు అలపర్తి విద్యా సాగర్ హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఉద్యోగుల సమస్యలను సరైన రీతిలో, సరైన సమయంలో ఉన్నతాధికారులకు నివేదిస్తూ సంఘాన్ని ముందుకు నడిపిస్తున్నందుకు భవనారి వెంక టేశ్ బాబు, కొప్పోలు సుధాకర్ రావులను డివి రమణ ప్రశంస అభినందించారు. వీలను కూడా సంఘంలో చేర్చుకోవడానికి ప్రస్తుత సంఘాన్ని ..సర్వీస్ అసోసియేషన్‌గా మార్చడానికి రాష్ట్ర కౌన్సిల్.. నిర్వహిం చి తీర్మానం చేయాల్సి ఉందని తెలిపారు. ఇందుకై, బైలాస్ అమెండ్‌మెంట్ పేరు మార్పుకు కమిటీ, రాష్ట్ర కౌన్సిల్ నిర్వహణకు ఆర్థిక వనరుల కమిటీ.. ఏర్పాటు చేయాలని తీర్మాని ంచారు. ఈ సమావే శంలో 15 డివిజన్ల అధ్యక్ష, కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు.. పాల్గొన్నా రు. పలు తీర్మానాలను ఆమోదించారు. ఎపి ఎన్‌జిఓ సంఘం, జెఎసిలో పలు పదవులు పొందిన సంఘ సభ్యులను విద్యాసాగర్, డివి రమణలు సన్మానించి అభినందించారు.

# ప్రమాదబీమా చెక్కును అందచేసిన మాజీ మంత్రి పల్లె



ప్రమాదబీమా చెక్కును అందచేసిన మాజీ మంత్రి పల్లె

అమడగూరు, మే 10 ప్రభాతవార్త

అమడగూరు మండలం గుండువారిపల్లి పంచాయతీ సోలుకుంట్ల గ్రామానికి చెందిన ఉప్పుతోళ్ల రమణమ్మ కుటుంబసభ్యులకు మంజూరైన ప్రమాదబీమా చెక్కును ఆదివారం మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి అందచేశారు. వివరాలు ఇలా వున్నాయి. తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా ఉప్పుతోళ్ల రమణమ్మ వారి కుటుంబ సభ్యులు టిడిపి సభ్యత్వాలు చేసుకోవడం జరిగింది. అయితే ఉప్పుతోళ్ల రమణమ్మ ఆమె తమ్ముడు నాగరాజు కొలిమి రాలపల్లికి వెళ్లి మోటర్‌సైకిల్‌పై వస్తుండగా మార్గమధ్యంలో జింక అడ్డు రావడంతో కిందపడి ఉప్పుతోళ్ల రమణమ్మకు తలకు బలమైన గాయం కావడంతో ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడ చికిత్స పొందుతూ ఆమె మృతి చెందగా తమ్ముడు స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. ఉప్పుతోళ్ల రమణమ్మ తెలుగుదేశం పార్టీ సభ్యత్వం తీసుకోవడంతో ఆమె కుమార్తెను నామిని పెట్టడంతో రాజేశ్వరికి మంజూరైన 5 లక్షలు రూపాయల ప్రమాద బీమా మొత్తం చెక్కును మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి అందచేశారు. పార్టీ సభ్యత్వం తీసుకోవడం వల్ల మా కుటుంబానికి ఆసరాగా నిలిచిందని కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. తమకు ప్రమాద బీమా మంజూరు పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు. మంత్రి నారా లోకేష్, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డి, అమడగూరు మండల నాయకులకు కుటుంబ సభ్యులు ధన్యవా దాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ వల్లిపి శ్రీనివాసులు, నియోజకవర్గం అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ గుర్రమకొండ తిరుపాల్, లబ్ధిదారులు ఉప్పుతోళ్ల రాజేశ్వరి, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి అనంతపురం జిల్లాలో రాష్ట్ర నేతల హడావుడి

## 12వ తేదీన వైయస్ జగన్ రాక 14వ తేదీన నారా లోకేష్ రాక 15 తేదీన సీఎం చంద్రబాబు, కేంద్రమంత్రి రాజ్నాథ్ సింగ్ రాక ?

అనంతపురం, మే 10, (ప్రభాతవార్త బ్యూరో)

ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఈ వారం రోజుల్లో రాష్ట్రస్థాయి నాయకుల హడావుడి నెలకొంది. సీఎం చంద్రబాబు నాయుడు, మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి, టిడిపి వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ వేరువేరుగా ఉమ్మడి అనంతపురం జిల్లాకు వస్తున్నాడం చర్చిని అంశంగా మారింది.. సీఎం పర్యటన అధికారికంగా ఖరారు కావాల్సి ఉంది. పుట్టపర్తి మండ లంలో శ్రీ సత్యసాయి ఎయిర్ పోర్ట్ సమీపంలో మొదటి విడతలో 350 ఎకరాల విస్తీర్ణంలో విమానాల విడిభాగాల తయారీ పరిశ్రమకు కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. రెండో విడతలో 650 ఎకరాల్లో ఆ పరిశ్రమను విస్తరించనుంది. ఇందులో భాగంగా విమానాల విడిభాగాల తయారీ కేంద్రం ను రామచంద్రంగా శంకుస్థాపన చేసేందుకు ఈనెల 15వ తేదీన కేంద్ర మంత్రి రాజ్ నాథ్ సింగ్, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పుట్టపర్తికి వచ్చే అవకాశం మెండుగా కనిపిస్తోంది. దీనికి సంబంధించి అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

అయితే సీఎం చంద్రబాబు నాయుడు , కేంద్రమంత్రి రాజ్ నాథ్ సింగ్ పర్యటన సంబంధించి అధికారికంగా ప్రకటించాల్సి ఉంది. ఇదే సమయంలో 14, 15 తేదీల్లో టిడిపి వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి నారా లోకేష్ జిల్లా పర్యటనకు వస్తున్నారు. ఇందుకు సంబంధించి ఏర్పాట్లు జరుగుతున్నాయి. 14వ తేదీన మధ్యా హ్నం ఆర్డిటి హాస్పిటల్ సందర్శించి, సాయంత్రం అనంతపురం చేరుకొని ఆర్డిటికీ ఎఫ్.సి.ఆర్.ఏ రెన్యువల్ జరిగిన నేపథ్యంలో ఆ సంస్థ నిర్వాహకులు మంచో ఫెర్రర్, అన్నే ఫెర్రర్ ను మంత్రి నారా లోకేష్ కలవనున్నారు. ఆ తర్వాత అనంతపురం నగరంలో అనంత పురం అర్బన్ నియోజకవర్గ పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం కానున్నారు. మంత్రి లోకేష్ సమావేశం నిర్వహించనున్న సభాస్థలిని విజయవాడ నుంచి వచ్చిన మంత్రి లోకేష్ టీం తో కలిసి అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మైదానంలో ఏర్పాట్లను ఆదివారం పరిశీలించారు. శ్రీనగర్ కాలనీలోని గల్లా టౌన్ షిప్ మైదానం వేదిక సమావేశం జరుగుతుందని వారు స్పష్టం చేశారు. సమావేశంలో ఎంత మంది పాల్గొంటారు, ఇక్కడ ఏర్పాటు చేయాల్సిన సౌకర్యాలు గురించి చర్చించారు. ఇదిలా ఉండగా మాజీ ముఖ్యమంత్రి, వైసిపి రాష్ట్ర అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఈనెల 12వ తేదీన జిల్లా పర్యటనకు వస్తున్నారు. జిల్లాలోని పామిడిలో వైసీపీ నేత వీరాంజనేయులు కుమార్తె, ఎమ్మెల్సీ మధుసూదన్ కుమారుడి వివాహ రిసెప్షన్ కార్యక్రమానికి వైఎస్ జగన్ హాజరై నూతన దంపతులను ఆశీర్వదించినారు.. అయితే ఆరోజు వైసీపీ పార్టీ కార్యక్రమాలు అంటూ ప్రత్యేకంగా ఏమీ లేవని,పెళ్లి కి వచ్చి వెళతారని వైసిపి నాయకులు చెబుతున్నారు.

# వివాహ వేడుకలకు హాజరైన ఎమ్మెల్యే జె.సి



వివాహ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే జె.సి

తాడిపత్రిఅర్బన్, మే 10 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణంలోని పద్మావతి ఫంక్షన్‌హాల్, ఒగేటీ రంగన్న కళ్యాణ మండపాల్లో ఆదివారం జరిగిన పలు వివాహ వేడుకలకు ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఆయన నూతన వధూవరులను ఆశీర్వదించి వారికి గిఫ్ట్ అందచేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఎమ్మెల్యే వెంట పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు వున్నారు.

# రాయలసీమ లో జనసేన జెండా ఎగురవేస్తాం

## - స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నద్ధమవుతాం పార్టీ బలోపేతం కోసం కృషి చేసే ప్రతి కార్యకర్తకు కమిటీల్లో అవకాశం కల్పిస్తాం.. మాజీ మంత్రి బాలినేని శ్రీనివాస్, తిరుపతి ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు, అనంతపురం జనసేన జిల్లా అధ్యక్షులు అహుడా ఛైర్మన్ టిసి వరుణ్



సమావేశంలో మాట్లాడుతు న్నమాజీ మంత్రి బాలినేని శ్రీనివాస్, తిరుపతి ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు

అనంతపురం వైద్యం మే 10 ప్రభాతవార్త

త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో రాయలసీమలో జనసేన జెండా ఎగురవేస్తామని జనసేన నాయకులు అన్నారు. ఆదివారం అనంతపురం, శ్రీ 7 కన్వెన్షన్ హాల్ లో జనసేన జిల్లా అధ్యక్షులు టీసీ వరుణ్ అధ్యక్షతన ఉమ్మడి అనంతపురం జిల్లా, ఉమ్మడి కర్నూలు జిల్లా డీలిమిటేషన్, స్థానిక సంస్థల ఎన్నికల సన్నద్ధత క్రియాశీలక సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో జనసేన పార్టీ గ్రేటర్ రాయలసీమ కమిటీ సభ్యులు మాజీ మంత్రి బాలినేని శ్రీనివాస్, తిరుపతి ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు, అనంతపురం జనసేన జిల్లా అధ్యక్షులు అహుడా ఛైర్మన్ టిసి వరుణ్ మాట్లాడారు. జనసేన పార్టీ క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడంలో భాగంగా బూత్ స్థాయి నుండి జిల్లా కార్యవర్గ కమిటీలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రతి కార్యకర్తకు జనసేన పార్టీలో గుర్తింపు ఉంటుందని, క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతం కోసం పనిచేసే ప్రతి కార్యకర్తకు కమిటీల్లో అవకాశం కల్పిస్తామన్నారు. జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు వీర మహిళలు స్థానిక సంస్థల ఎన్నికల కోసం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారని, పార్టీ అధిష్టానం నిర్ణయం మేరకు అవకాశం లభిస్తుందన్నారు. ఇంత పెద్ద స్థాయిలో ఉమ్మడి అనంతపురం జిల్లా, ఉమ్మడి కర్నూలు జిల్లా నాయకులు కార్యకర్తలు హాజరై జయప్రదం చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలను క్షేత్రస్థాయిలో తీసుకెళ్తూ పార్టీని గ్రామీణ స్థాయిలో బలోపేతం చేసేందుకు కార్యసిద్ధితో పనిచేస్తామన్నారు.

# చెప్పేది నీతులు..తీసేది గోతులు..!



తిరుణాంపల్లి వంకలో సాగుతున్న మట్టి దోపిడీ



-భారీ వాహనాలతో తిరుణాంపల్లి వంక మట్టి తరలింపు

**మొదటిపేజీ తరువాయి...** పిప్పి చేసి, మట్టి మింగేసి వదిలేసిన ఓ చోటా నాయకుడు తన భారీ యంత్రాలకు పని కల్పించుకోవడానికి ప్రస్తుతం వంకలపై వాలాడనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇతనే త్వరలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మండలంలో చక్రం తిప్పాలనే ఆశ(యం)తో ప్రభుత్వ స్థలాల్లో మట్టిని కొల్లగొట్టి..మూటలు కూడగట్టి జ నం నెత్తిన కూర్చోవాలని చూస్తున్నట్లు ప్రత్యర్థులు విమర్శలు ఎక్కుపెడుతున్నారు. ఇక పెద్దపేట వంకను చూస్తే మట్టిని ఇంత అధాన్నంగా కూడా సొమ్ము చేసుకోవచ్చా అని అనిపిం చకమానదు. రాయల చెరువు కతవలోని సమాధుల వద్ద కూడా మట్టిని దోచేస్తున్నా వాల్టా చట్టం ఉల్టాగా మారింది. భైరవకొండ వద్ద తహసీల్దార్ పేరుతో ఏర్పాటు చేసిన హెచ్చరిక బోర్డును సైతం మాయం చేసి మరీ..ఈ మట్టి మారీచులు భైరవకొండను తొలిచేస్తున్నారు. చింతలాయపల్లి, గుడిపాడుల్లో కూడా కొందరు అధికార పార్టీ నాయకులు రేయి, పగలు అనే తేడా లేకుండా మట్టి దోచేస్తున్నా పట్టించుకునే నాథుడే లేరు. ఈ మట్టిమాఫియా విషయంలో అన్నీ తెలిసే..అందరూ కలిసే దోచేస్తు_న్నారనే వాదనలు మండల వ్యాప్తంగా వినిపిస్తున్నాయి.

ఈ విషయంపై రెవెన్యూ, జలవనరులు, దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు దృష్టి సారించి కనీసం నామ మాత్రపు తనిఖీలు కూడా నిర్వహించడం లేదంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. జిల్లా పరిపాలనా ధికారి గాని, సంయుక్త పరిపాలనాధికారి గాని ప్రత్యేక దృష్టి సారించి ఈ మట్టిమాఫియా ఆగడాలను అరికట్టాలని, లేదంటే సహజవనరులు సర్వనా శనం అయిపోతాయని మండల వ్యాప్త జనం పేర్కొంటున్నారు.

# రాష్ట్రంలో ఎస్సీలకు వర్తించే పథకాలన్నీ బుడగ జంగాల వారికి అమలు

**మొదటిపేజీ తరువాయి...** పర్యటించి, వారి జీవన స్థితిగతులను పరిశీలించి, వారి సమస్యలను అధ్యయనం చేసి ఆ రిపోర్టును కేంద్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ కు అందజేసింది. అప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు సైతం జేసీ శర్మ కమిషన్ ఇచ్చిన నివేదికను ఆధారంగా చేసుకుని కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం నుండి తీర్మానం పంపించింది. బేడ, బుడగ జంగాలను ఎస్సీ జాబితాలో చేర్చాలని కేంద్రాన్ని ఆ తీర్మానం ద్వారా కోరింది. తదనంతరం ముఖ్యమంత్రి స్థానంలో కూర్చున్న జగన్మోహన్ రెడ్డి ఐదేళ్ల తన పాలనలో బుడగ జంగాల సమస్యలను ఏమాత్రం పట్టించుకోలేదు. పులివెందుల నుండి ఇచ్ఛాపురం వరకు బుడగ జంగాల సమస్యలపై సైకిల్ యాత్ర చేసినా....కన్నెత్తి చూడలేదు. బేడ, బుడగజంగాల హక్కులకు జీఓ 144 గొడ్డలిపెట్టుగా మారింది. 2024లో ముఖ్యమంత్రిగా చంద్రబాబు వచ్చినప్పటి నుండి బుడగ జంగాల సమస్యలను ఎప్పటికప్పుడు సీఎం దృష్టికి తీసుకెళ్తూనే ఉన్నాం. ఇటీవల నిర్వహించిన జిల్లా కలెక్టర్ల 7వ సమావేశంలో సీఎం చంద్రబాబు బుడగ జంగాల సమస్యల్ని పరిష్కరించడానికి చేసిన ప్రకటన ఒక అద్భుత ఘట్టం. ఉద్యోగాల విషయంలో తప్ప, ఎస్సీలకు వర్తింపజేసే పథకాలన్నీ బుడగ జంగాలకు వర్తింపజేయాలని అధికారులకు సీఎం ఆదేశాలు జారీ చేశారు. ఎస్సీ వర్గీకరణ చట్టం చేసే సమయంలో రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రివర్యులు శ్రీ డోలా బాలవీరాంజనేయస్వామి, రాష్ట్ర హోంశాఖ మంత్రివర్యులు వంగలపూడి , దళిత ఎమ్మెల్యేగా నేను బుడగజంగాలను ఎస్సీ జాబితాలో ఉపకులంగా చేర్చాలని సీఎం చంద్రబాబు ని కోరాం. చంద్రబాబు ఆ మేరకు ఒప్పుకున్నారు. కేంద్ర ప్రభుత్వం నుండి బుడగ జంగాలకు ఎస్సీ హోదా వచ్చిన వెంటనే రాష్ట్రంలో దళితులకు అమలయ్యే రిజర్వేషన్ వారికి కూడా వర్తింపజేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవడానికి సిద్ధంగా ఉంది. బుడగ జంగాల సమస్యను కేంద్రంతో మాట్లాడి పరిష్కరించేందుకు కూడా చంద్రబాబుగారు సిద్ధంగా ఉన్నారు. త్వరలోనే శుభవార్త వింటాం అనే నమ్మకం ఉంది. బుడగ జంగాలకు ఎస్సీ పథకాలు వర్తింపజేయాలనే ప్రకటన చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబుగారికి కృతజ్ఞతలు తెలియజేసేందుకు బుడగ జంగాల పోరాట సమితి పెద్దలు వారం రోజుల్లో వెళ్లేందుకు సిద్ధమవుతున్నారు. సీఎం కి బుడగ జంగాల సమస్యలను వివరిస్తారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న బుడగ జంగాల సామాజికవర్గం తరపున ముఖ్యమంత్రి చంద్రబాబు హృదయపూర్వక అభినందనలు, కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అని ఎం.ఎస్.రాజు అన్నారు. ఈ కార్యక్రమంలో బేడ బుడగజంగాల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు యలమర్తి మధు, తదితరులు ఉన్నారు.

# తన జన్మదినం వినూత్నంగా జరుపుకునేందుకు జె.సి ప్రభాకర్‌రెడ్డి సరికొత్త ఆలోచన

## - ప్రజల నుంచి సలహాలు ఇవ్వాలని పేర్కొన్న జె.సి



మాట్లాడుతున్న జె.సి ప్రభాకర్‌రెడ్డి

తాడిపత్రిఅర్బన్, మే 10 ప్రభాతవార్త

తన జన్మదినాన్ని వినూత్నంగా జరుపుకునేందుకు మాజీ ఎమ్మెల్యే జె.సి ప్రభాకర్‌రెడ్డి ప్రజల నుంచి సలహాలు సూచనలు కోరుతున్నానని పేర్కొన్నారు. స్థానిక నివాసంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తన జన్మదినం కోసం ప్రజలు తమ ఆలోచన చేసిన విధానం పేపర్‌లో క్లుప్తంగా రాసి తాను ఏర్పాటు చేసిన ఒక బాక్స్‌లో వేయాలని తెలిపారు. ఈ సందర్భంగా జె.సి ప్రభాకర్‌రెడ్డి ప్రజలకు మూడు ప్రశ్నలు వేశారు. ఈనెల 25న తన పుట్టినరోజు సందర్భంగా థీమ్ ఎలా ఉండాలన్నదే తొలి ప్రశ్న అని, సమాజంలో మహిళ పాత్ర, కుటుంబ క్షేమంపై ఎలా ఉండాలన్నది రెండో ప్రశ్న అని, 2026లో విద్యార్థులు ఎలా ఉండాలన్నదే మూడో ప్రశ్న అన్నారు. ప్రశ్నలకు క్లుప్తంగా సమాధానాలు రాసి తాను ఏర్పాటు చేసిన బాక్సులో ఈ నెల 17వ తేదీలోపు వేయాలన్నారు. చీటీలో పేరు, అడ్రస్, ఫోన్ నెంబర్ తప్పనిసరిగా రాయాలన్నారు. ఉత్తమ సమాధానాలకు బహుమతులు అందజేస్తామన్నారు. కన్సోలేషన్ బహుమతులు కూడా ఉంటాయని వెల్లడించారు. తాడిపత్రి అభివృద్ధి కోసం తాను చేపట్టిన ఈ వినూత్న కార్యక్రమంలో ప్రజలు పెద్దఎత్తున పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.